




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 58 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తిరుపతి గురువారం 12 మార్చి 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :58 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : TIRUPATI THU 12 MARCH 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur




పార్టీ ఫిరాయింపుల వ్యవహారం...

## కడియం, దానంలకు క్లీన్ చిట్ ఇచ్చిన స్పీకర్

- కడియం, దానంలపై దాఖలైన అనర్హత పిటిషన్లన్ను వేసిన స్పీకర్
- పార్టీ మారినట్టు సరైన ఆధారాలు లేవన్న స్పీకర్
- తాజా తీర్పుతో మొత్తం 10 మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్

మిగతా 2లో

## ఇరాన్‌తో యుద్ధం త్వరలో ముగుస్తుంది.. నేనెప్పుడు అనుకుంటే అప్పుడే ఆగిపోతుంది

- ఇరాన్‌లో లక్ష్యాలను ఛేదించామన్న ట్రంప్
- ఇరాన్ వద్ద ఇంకా ఏమీ మిగలలేదని వ్యాఖ్య
- యాక్సియోస్ ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు



పెన్ పవర్ డెస్క్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. నేను ఎప్పుడు అనుకుంటే అప్పుడు యుద్ధం ఆగుతుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో అన్ని లక్ష్యాలను ఛేదించామని ఆయన వెల్లడించారు. ఇరాన్ వద్ద ఇంకా ఏమీ మిగలలేదని అన్నారు. ఇరాన్‌తో

మిగతా 2లో

## లోక్‌సభ స్పీకర్‌కు ఊరట.. వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం తిరస్కరణ
- మూజువాణి ఓటుతో వీగిపోయిన ప్రతిపక్షాల తీర్మానం
- చర్చలో రాహుల్ గాంధీపై అమిత్ షా తీవ్ర విమర్శలు
- చైర్‌లో కూర్చోకుండా కొత్త సంప్రదాయానికి తెరతీసిన ఓం బిర్లా
- స్పీకర్‌ను ఇరుకున పెట్టాలనుకున్న విపక్షాల వ్యూహం విఫలం


మిగతా 2లో



# పాలనలో మార్పు రావాలి.. పరిశుభ్రతపై దృష్టి పెట్టండి

## కలెక్టర్లకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- స్వచ్ఛాంధ్రపై సీరియస్‌గా ఉండాలని, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని సూచన
- సచివాలయ సిబ్బంది బదిలీలపై కలెక్టర్లకు పూర్తి అధికారాలు
- కౌలు రైతులకు రుణాల మంజూరులో అడ్డంకులు తొలగించాలని ఆదేశం
- పాలనలో డీప్ టెక్ వినియోగం పెంచాలని దిశానిర్దేశం



పెన్ పవర్ డెస్క్:ఆరు జిల్లాల కలెక్టర్లతో సీఎం చంద్రబాబు నిర్వహిస్తున్న కాన్ఫరెన్స్ సమావేశం కొనసాగుతోంది. ఈ సందర్భంగా పలు శాఖల ఉన్నతాధికారులు తమ నివేదికలను ప్రజెంటేషన్ల రూపంలో సమర్పించారు. ఈ సమావేశంలో స్వచ్ఛాంధ్ర, పాలనలో సాంకేతికత వినియోగం, సచివాలయ సిబ్బంది సర్దుబాటు, కౌలు రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబు పలు కీలక ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఇటీవల తాను కాకినాడ, సామర్లకోటలో పర్యటించినప్పుడు రోడ్ల పక్కన చెత్త కనిపించిందని, కొన్ని ప్రాంతాల్లో స్వచ్ఛాంధ్రపై సీరియస్‌నెస్ కొరవడిందని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్లు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల కోసం నగరాలు, పట్టణాలు ఒకదానికొకటి పోటీ పడాలని సూచించారు. పరిశుభ్రత మన సంస్కృతిలో భాగమని, ఆరోగ్యానికి ఇది చాలా కీలకమని గుర్తుచేశారు.గ్రామ, వార్డు సచివాలయాల్లోని సిబ్బంది సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడం

మిగతా 2లో

## చంద్రబాబు ఉప ప్రధానా?.. జగన్ రియాక్షన్ వైరల్!

చంద్రబాబు జాతీయ రాజకీయాల్లోకి వెళ్తారంటూ ప్రచారం

ఉప ప్రధాని అవుతారంటూ సోషల్ మీడియాలో ఊహాగానాలు

ఈ వార్తలపై తనదైన శైలిలో స్పందించిన వైఎస్ జగన్

రాష్ట్ర ప్రజలే భరించలేకపోతున్నారు.. దేశం ఏం భరిస్తుంది? అంటూ ఎద్దేవా



పెన్ పవర్ డెస్క్:టీడీపీ అధినేత, సీఎం చంద్రబా బు జాతీ య రాజకీయాల్లోకి వెళ్లి ఉప ప్రధాని అవుతారంటూ జరుగుతున్న ప్రచారంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాష్ట్ర ప్రజలే చంద్రబాబును భరించలేకపోతు న్నారని, ఇక దేశ ప్రజలు ఎలా భరిస్తారని ఆయన ఎద్దేవా చేశారు ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ విలేకరి.. చంద్రబాబు జాతీయ రాజకీయాల్లోకి వెళతారని, ఉప ప్రధాని అవుతారని ప్రచారం జరుగుతోంది కదా అని జగన్‌ను ప్రశ్నించారు. దీనికి జగన్ బదులిస్తూ, "చంద్రబాబు ఉప ప్రధానా? ఎవరు చెప్పినారు సామీ.. గొప్ప సంగతే ఇది. చంద్రబాబును ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలే బరాయించలేకున్నారు.. ఉప ప్రధానిగా దేశ ప్రజలు ఏం బరాయిస్తారు" అంటూ సెటైర్లు వేశారు. ఇటీవల

మిగతా 2లో

## ఉగాదికి సామూహిక గృహప్రవేశాలు.. ఏపీ సీఎం చంద్రబాబు ప్రకటన

- రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల మందికి చేకూరనున్న లబ్ధి
- మున్ముందు విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం..
- కలెక్టర్ల సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు


మిగతా 2లో




## వివేకా హత్య కేసు.. ట్రయల్ కోర్టుకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు.. సునీత పిటిషన్ కొట్టివేత

- వివేకా హత్య కేసు దర్యాప్తు ముగిసిందని సుప్రీంకోర్టుకు తెలిపిన సీబీఐ
- నాలుగు వారాల్లోగా విచారణను ముగించాలని ట్రయల్ కోర్టుకు సుప్రీం ఆదేశం
- నిందితుల బెయిల్ రద్దు చేయాలన్న సునీత, సీబీఐ పిటిషన్లు డిస్మిస్

మిగతా 2లో



## జగన్ చిట్టా కేంద్ర ప్రభుత్వం వద్ద ఉంది

- జగన్ హయాంలో రాష్ట్రం దివాలా తీసిందన్న అప్పలనాయుడు
- వింత పాలసీలతో ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారని మండిపాటు
- జగన్ ప్రభుత్వం మహిళల మాంగల్యాలను తెంపిందని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా నాశనం చేసిందంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఘాటుగా స్పందిం చారు. జగన్ హయాంలో రాష్ట్రం దివాలా తీసిందని, ఇప్పుడు ఆయన ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. "జగన్ హయాంలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. చివరకు మున్సిపల్ కార్యాల యాలను కూడా తాకట్టు పెట్టారు. దేశంలో ఎక్కడా లేని వింత పాలసీలతో ఆర్థిక వ్యవస్థను


మిగతా 2లో



## ఇరాన్, అమెరికా యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయానికి ఉపయోగించుకుంటోంది నరేంద్రమోదీ ఆగ్రహం

- ప్రవాస భారతీయుల పరిస్థితి దిగజారేలా కాంగ్రెస్ బాధ్యతారాహిత్య ప్రకటనలు చేస్తోందని ఆగ్రహం
- గల్ఫ్‌లోని పరిస్థితుల కారణంగా మన ఆందోళన సహజమేనన్న ప్రధానమంత్రి
- లక్షలాది మంది భారతీయులు అక్కడ పని చేస్తున్నారన్న మోదీ
- గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయులను ఒంటరిగా వదలం అన్న నరేంద్ర మోదీ

మిగతా 2లో





## వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ సంక్షోభం...

### కేంద్రం కీలక ప్రకటన



మిగతా 2లో



- వంట గ్యాస్‌పై ప్రజల్లో ఆందోళన అవసరం లేదన్న కేంద్రం
- ఎల్పీజీ ఉత్పత్తిని 25 శాతం పెంచాలని చమురు కంపెనీలను ఆదేశం
- ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా చమురు దిగుమతి అవుతోందన్న కేంద్రం

పెన్ పవర్ డెస్క్:పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో దేశవ్యాప్తంగా వంట గ్యాస్‌పై ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. బుకింగ్ చేసిన రెండున్నర రోజుల్లో వంట గ్యాస్ సిలిండర్ డెలివరీ అవుతుందని తెలిపింది. ఎల్పీజీ ఉత్పత్తిని 25 శాతం పెంచాలని చమురు కంపెనీలను ఇప్పటికే ఆదేశించినట్లు వెల్లడించింది. పెట్రోల్, డీజిల్, ముడి చమురు, వంట గ్యాస్ సరఫరా విషయంలో ఆందోళన అవసరం లేదని తెలిపింది.

## ఎడిటర్ వ్యూ

# వ్యర్థంగా మారిన ధూమపాన ప్రకటనలు

సొలనేసి కుటుంబానికి చెందిన ఒక చిన్న మొక్క ద్వారా తయారీ వల్ల పొగ విడుదల అవుతున్నందు వలన దీనికి 'పొగాకు' అనే పేరు వచ్చింది. దీని ఆకుల నుండి సిగరెట్లు, చుట్టలు తయారు చేస్తారు. దీనిని కొన్ని రకాల తాంబూలాలలో కూడా ఉపయో గిస్తున్నారు. క్రీస్తు పూర్వం 1400 ఏళ్ల నాడే పొగాకు వాడకం మొదలైంది. ఉత్తర, దక్షిణ అమెరికా ప్రాంతాల్లోని స్థానిక తెగల వారు పొగాకును దేవుని కానుకగా పరిగణించే వారు. వేడుకల్లో పొగ తాగేవారు. పొగాకు చుట్టల నుంచి వెలువడే ధూమ మేఘాల ద్వారా తమ ప్రార్థనలు భగవంతుని చేరుకుంటాయని వారు నమ్మేవారు. యూరోపియన్లు అమెరికాలో అడుగు పెట్టడం ప్రారంభ మయ్యాక క్రీస్తుశకం 16వ శతాబ్దం నాటికి పొగాకు క్రమంగా యూరోపియన్ దేశాలకు, ఆ తర్వాత శరవేగంగా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించింది. బ్రిటిష్ వారి ద్వారా పొగాకు భారత దేశానికి చేరుకుంది. పొగాకు పరిచయం కావడానికి ముందు భారత దేశంలో ఎక్కువగా గంజాయి తోనే పొగ తాగేవారు. ఆధునిక వైద్య పద్ధతులు అందుబాటు లోకి వచ్చిన తొలినాళ్లలో పొగాకును ఔషధంగా పరిగణించే వారు. సిగరెట్ల కంపెనీలు వైద్యులతో వ్యాపార ప్రకటనలు ప్రచారం చేసుకునేవి. 20వ శతాబ్దిలో సగానికి సగం కాలం ఇలాగే గడిచింది. పొగాకు వల్ల క్యాన్సర్ వంటి అనర్థాలు తలెత్తు తున్నట్లు గుర్తించిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సహా పలు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు పొగాకు వ్యతిరేక ప్రచారం ప్రారంభించాయి. పలు ప్రభుత్వాలు కూడా పొగాకు వాడకంపై ఆంక్షలు అమలులోకి తెచ్చాయి. బొలీవియా మరియు పెరూ పొగాకు జన్మస్థలంగా పరిగణించ బడతాయి. క్రిస్టోఫర్ కొలంబస్ యాత్రల ద్వారా ఐరోపాకు తీసుకు రాబడినట్లు, అలా పొగాకు సాగు క్రమంగా ఉత్తర అమెరికా, చైనా, భారతదేశం, పూర్వ యుఎస్ ఎస్ఆర్ భూభాగంలో, ట్రాన్స్కా కాసియా, ఉజ్బెకిస్తాన్, కజకిస్తాన్, మోల్డోవా, ఉక్రెయిన్, క్రిమియా మరియు క్రాస్నోదర్ భూభాగంలో పెంచడం క్రమానుగతంగా జరిగాయి. ప్రపంచ వ్యాప్తంగా 110 కోట్ల మంది పొగ తాగుతున్నారని, ఏటా పొగాకు కారణంగా 70లక్షల మంది మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది.ప్రపంచం లోనే అత్యధిక శాతం కిరిబాటి దీవిలో మూడులో రెండొంతుల మంది మగవాళ్లు ధూమపానానికి అలవాటు పడ్డారు. మూడొంతుల మంది ఆడవాళ్లు కూడా పొగ తాగుతున్నారు. యూరప్‌లోని మాంటెనెగ్రో దేశంలో 46శాతం మంది ప్రజలకు పొగతాగే అలవాటుంది. గ్రీస్‌లో 50శాతం మంది మగవాళ్లు, 35శాతం మంది ఆడవాళ్లు ధూమపానం చేస్తారు. ప్రపంచం లోనే అత్యధికంగా ఈస్ట్ తైమూర్‌లో 80శాతం మంది మగవాళ్లు పొగ తాగుతారు. కానీ 6శాతం మంది ఆడవాళ్లకు మాత్రమే ఆ అలవాటుంది. రష్యాలో 15ఏళ్లు పైబడిన మగవాళ్లలో 60శాతం మంది పొగ తాగుతున్నారు. 23శాతం మంది మహిళలకు ఆ అలవాటుంది. ఇక తక్కువగా పొగ తాగేవారు ఉండే దేశాలు...ఘనా, ఇథియోపియా, నైజీరియా, ఎరిత్రియా, పనామా... ఈ ఐదు దేశాలూ అతి తక్కువగా పొగ తాగే దేశాల జాబితాలో ముందు వరుసలో ఉన్నాయి. ఆఫ్రికాలో 14శాతం మంది మాత్రమే పొగ తాగుతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ఇటీవలి కాలంలో అవగాహన కార్యక్రమాల ఫలితంగా భారత దేశంలో పొగతాగే వారి సంఖ్య 33.8 శాతం నుంచి 23 శాతానికి తగ్గినట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. సిగరెట్లు, బీడీలు, సిగార్లు, హుక్కా వంటి ధూమపానం, గుట్కా నమలడం కోసం పొగాకును వివిధ రకాలుగా విక్రయిస్తారు. నికోటిన్ అనేది పొగాకులో ఉండే ప్రధాన విష పదార్థం. ఇది ధూమపానం వ్యసనానికి దారితీస్తుంది. పొగాకును ఏ రూపంలో తీసుకున్నా నష్టాలే అధికం. పొగాకు శరీర అవయవాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఊపిరి తిత్తులకు ముప్పు వాటిల్లి ఎంఫసియా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ ఫల్మనరీ డిసీజ్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు సోకుతాయి. మెదడులో రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడుతుంది. గొంతు కేన్సర్, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా పీల్చేవారికీ కూడా ప్రమాదమే. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతున్న కేన్సర్‌లు, గుండె జబ్బులు, నాన్-కమ్యూనికెబుల్ వ్యాధులు (ఎన్‌సిడిలు) వంటి దీర్ఘకాల శ్వాసకోశ వ్యాధులు ధూమపానం వలనే సంభవిస్తాయి. పొగాకు తాగేవారు శ్వాస సంబంధిత సమస్యలను కలిగి ఉంటారు ఎందుకంటే, పొగాకు ఊపిరి తిత్తులను పూర్తిగా ప్రమాదానికి గురి చేస్తుంది. అంతేకాకుండా, వీరిలో అధిక శ్లేష్మంతో కూడిన దగ్గు కూడా వస్తుంది. 80% కంటే ఎక్కువ ఊపిరితిత్తుల క్యాన్సర్ మరణాలకు ధూమపానం కారణమని తెలింది. సిగరెట్లలో 70కి పైగా హానికరమైన క్యాన్సర్ కలిగించే రసాయనాలు ఉంటాయి. కో విడ్ మహమ్మారి విజృంభించిన నేపథ్యంలో పొగ త్రాగడం చాలా వరకు తగ్గింది. పొగ తాగడం నేరుగా ఊపిరి తిత్తుల పై ప్రభావం చూపే విషయం వల్ల భయం ప్రధాన కారణం అయితే, లాక్ డౌన్ కట్టుదిట్టమైన చర్యల వల్ల షాపులు ఎక్కువ సమయం మూసి ఉండడం, ఇళ్లనుండి బయటికి వెళ్ళలేక పోవడం ధూమపానానికి ప్రతిబంధకాలుగా మారడం పొగాకు వాడకం తగ్గడానికి కొన్ని కారణాలు.

# పాలనలో మార్పు రావాలి.. పరిశుభ్రతపై దృష్టి పెట్టండి

- మొదటి పేజి తరువాయి
లేదని, ముఖ్యంగా మహిళా పోలీసుల సేవలు వృథా అవుతున్నాయని సీఎం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, అవసరాన్ని బట్టి సిబ్బందిని ఆర్ అండ్ బి, హెల్త్, మున్సిపల్ వంటి ఇతర శాఖలకు సర్దుబాటు చేసే పూర్తి అధికారాలను కలెక్టర్లకు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. సిబ్బంది బదిలీలు సిఫార్సుల ఆధారంగా కాకుండా, రేషనలైజేషన్ ప్రకారమే పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు.కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడంలో ఎలాంటి నిబంధనలు అడ్డంకిగా ఉన్నా వాటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయంతో పాటు ఉద్యాన, పశుసంవర్ధక రంగాల వైపు రైతులను ప్రోత్సహించాలన్నారు. యూరియా వాడకాన్ని తగ్గించేందుకు నానో యూరియాను ఉచితంగా అందించే అవకాశాన్ని పరిశీలించాలని, దీనిపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సూచించారు. ఈ నెల 16, 17, 18, 23, 24, 25 తేదీల్లో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు.పాలనలో ఏఐ, బ్లాక్ చైన్, ఐఓటీ వంటి డీప్ టెక్నాలజీ వినియోగాన్ని పెంచడం ద్వారా వేగంగా, తక్కువ వ్యయంతో ఫలితాలు సాధించవచ్చని సీఎం తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగానికి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని తప్పనిసరి అర్హతగా చేర్చాలని సాధారణ పరిపాలన శాఖను ఆదేశించారు. ప్రతి జిల్లాలో హెచ్‌ఆర్ ఇనిస్టిట్యూట్, ఆర్టీజీఎస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుని పనితీరును మెరుగుపరుచుకోవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

## వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ సంక్షోభం... కేంద్రం కీలక ప్రకటన

- మొదటి పేజి తరువాయి
కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. దేశవ్యాప్తంగా ఇంధన సరఫరా సజావుగా సాగేలా చూడాలని సూచించింది. దేశీయ అవసరాలకు కావాల్సిన ముడి చమురులో 75 శాతానికి పైగా హోర్ముజ్ జలసంధికి సంబంధం లేని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపింది. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీలు, చీఫ్ సెక్రటరీలను ఆదేశించింది.గ్లోబల్ షిప్పింగ్ మార్గాల్లో ఆటంకాలు ఉన్నప్పటికీ, భారత్‌కు ముడి చమురు దిగుమతులు నిరంతరాయంగా అందుతున్నాయని కేంద్ర పెట్రోలియం శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భారత్‌కు చమురు తీసుకువచ్చే అదనపు కార్గో షిప్‌లు కూడా వస్తున్నాయని వెల్లడించారు. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతున్నప్పటికీ మన దేశంలో ఇంధన అవసరాలకు ఎలాంటి ఇబ్బంది లేదని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

# లోక్‌సభ స్పీకర్‌కు ఊరట.. వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. సుమారు 13 గంటల పాటు జరిగిన సుదీర్ఘ చర్చ అనంతరం, తీవ్ర గందరగోళం మధ్య తాత్కాలిక స్పీకర్ జగదాంబికా పాల్ నిర్వహించిన మూజువాణి ఓటుతో ఈ తీర్మానాన్ని తిరస్కరించారు. అవిశ్వాసంపై హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇస్తున్న సమయంలో ప్రతిపక్షాలు తీవ్ర నినాదాలతో సభను అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.స్పీకర్ ఓం బిర్లా పక్షపాతంతో, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఎంపీ మహ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనికి 118 మంది విపక్ష ఎంపీలు మద్దతు తెలిపారు. నిన్న చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్, ఇది వ్యక్తిగతంగా బిర్లాను లక్ష్యం చేసుకోవడానికి కాదని, పార్లమెంట్ గౌరవాన్ని కాపాడటానికే అని పేర్కొన్నారు. దీనికి బదులిచ్చిన పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, స్పీకర్ పనితీరును గట్టిగా సమర్థించారు.అయితే, చర్చకు సమాధానమిచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్షాల ఆరోపణలను తీవ్రంగా తిప్పికొట్టారు. స్పీకర్ స్థానం అత్యంత పవిత్రమైందని, ఆయన నిర్ణయాలను సుప్రీంకోర్టులో సైతం ప్రశ్నించలేమని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో, నేటి కాంగ్రెస్ మిత్రపక్షాలైన సమాజ్‌వాదీ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలే స్పీకర్లపై అవిశ్వాసం పెట్టాయని గుర్తుచేశారు. ఆ సమయంలో స్పీకర్లు చైర్‌లోనే కూర్చోగా, ఈసారి ఓం బిర్లా మాత్రం తీర్మానంపై నిర్ణయం వెలువడే వరకు చైర్‌లో కూర్చోకుండా కొత్త పార్లమెంటరీ సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని ప్రశంసించారు.

ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అమిత్ షా లక్ష్యంగా చేసుకున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు రాహుల్ తరచూ విదేశీ పర్యటనలకు వెళ్తారని, బడ్జెట్, మహిళా రిజర్వేషన్ బిల్లు వంటి కీలక చర్చల్లో పాల్గొనడానికి ఎందుకు ఇష్టపడరని ప్రశ్నించారు. "సమావేశాలు వచ్చినప్పుడల్లా ఆయన విదేశీ పర్యటనలు ప్లాన్ చేసుకుంటారు. మరి విదేశాల నుంచి ఇక్కడ మాట్లాడతారా?" అని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.మొత్తం మీద స్పీకర్‌ను ఇరుకున పెట్టాలనుకున్న ప్రతిపక్షాల వ్యూహం ఫలించలేదు. పైగా ప్రభుత్వ ఎదురుదాడితో ప్రతిపక్షాలే ఆత్మరక్షణలో పడినట్లు కనిపించింది. ఈ పరిణామం విపక్షాలకు రాజకీయంగా ఇబ్బందికరంగా మారింది.

# ఇరాన్, అమెరికా యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయానికి ఉపయోగించుకుంటోంది

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ మన దేశంలో రాజకీయానికి ఉపయోగించుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ పర్యటనలో ఉన్న ఆయన ఎర్నాకులంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, పశ్చిమాసియా దేశాల్లోని ప్రవాస భారతీయుల పరిస్థితి మరింత దిగజారేలా రెచ్చగొట్టే, బాధ్యతారాహిత్య ప్రకటనలు చేస్తోందని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు.గల్ఫ్‌లోని పరిస్థితుల కారణంగా మనం ఆందోళన చెందడం సహజమేనని, అక్కడ లక్షలాది మంది భారతీయులు పని చేస్తున్నారని గుర్తు చేశారు. కానీ ఇక్కడ అధికారంలో ఉన్నది బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అని అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. మన పౌరులు విదేశాల్లో చిక్కుకున్నప్పుడల్లా వారి క్షేమం కోసం వనరులన్నీ ఉపయోగిస్తుంటామని అన్నారు. మన పౌరులను ఎప్పుడూ ఒంటరిగా వదిలేసేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లోని మన వారికి అవసరమైన సహాయం అందేలా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వెల్లడించారు. అక్కడి మన దేశ రాయబార కార్యాలయాలు మన పౌరులకు 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయని తెలిపారు. మన మిత్ర దేశాలు భారతీయులను జాగ్రత్తగా చూసుకుంటున్నట్లు తెలిపారు. ఇలాంటి సంక్షోభ సమయంలో కాంగ్రెస్ పార్టీ మాత్రం రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా కాంగ్రెస్ పార్టీ మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. ఈ ప్రచారం కోసం వారు అవసరమైతే రీల్స్ కూడా చేస్తారేమోనని ఎద్దేవా చేశారు. ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించేందుకు, మేకిన్ ఇండియాను బలోపేతం చేయడానికి పెట్రోలియం రంగాన్ని విస్తరించడం ఎంతో కీలకమని అన్నారు. ఈ యుద్ధం స్వావలంబన అవశ్యకతను మరోసారి నొక్కి చెప్పిందని అన్నారు.

# పార్టీ ఫిరాయింపుల వ్యవహారం... కడియం, దానంలకు క్లీన్ చిట్ ఇచ్చిన స్పీకర్

తెలంగాణ రాజకీయాల్లో గత కొంతకాలంగా ఉత్కంఠ రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ తెరదించారు. అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లను ఆయన కొట్టివేస్తూ, వీరికి క్లీన్ చిట్ ఇచ్చారు. వీరిద్దరూ అధికారికంగా పార్టీ మారినట్లు సరైన ఆధారాలు లేవని, ఈ కారణంగా వారిపై అనర్హత వేటు వేయలేమని స్పీకర్ తన తీర్పులో స్పష్టం చేశారు. ఈ అంశంపై రేపు (గురువారం) సుప్రీంకోర్టులో విచారణ జరగాల్సి ఉంది. కోర్టు విచారణకు ముందు రోజు ఈ వ్యవహారంపై స్పీకర్ తన విచారణను ముగించి, తీర్పులను వెలువరించారు. దానం, కడియంలతో పాటు పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న మొత్తం 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం గమనార్హం. ఫిర్యాదుదారులు సమర్పించిన ఆధారాలు వారిని అనర్హులుగా ప్రకటించడానికి సరిపోవని స్పీకర్ తన తీర్పులో పేర్కొన్నారు. అయితే, స్పీకర్ నిర్ణయంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు ఎలా స్పందిస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## వివేకా హత్య కేసు.. ట్రయల్ కోర్టుకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు.. సునీత పిటిషన్ కొట్టివేత

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణలో అత్యున్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు దర్యాప్తు ప్రక్రియ ముగిసిందని సుప్రీంకోర్టుకు సీబీఐ తెలిపింది. ధర్మాసనం ఈ కేసుపై స్పందిస్తూ, విచారణను వేగవంతం చేయాలని ట్రయల్ కోర్టుకు స్పష్టమైన గడువు విధించింది. సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా సీబీఐ తరఫు న్యాయవాది కీలక ప్రకటన చేశారు. ఈ కేసులో ఇప్పటికే మూడవ సప్లిమెంటరీ (అదనపు) ఛార్జిషీట్‌ను దాఖలు చేశామని, దీంతో తమ వైపు నుంచి దర్యాప్తు ప్రక్రియ పూర్తయిందని న్యాయస్థానానికి వివరించారు. దర్యాప్తు ముగిసిన నేపథ్యంలో, నిందితుల బెయిల్ రద్దు చేయాలని కోరుతూ గతంలో సీబీఐ, వివేకా కుమార్తె సునీత దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ అవసరం లేదని భావించిన ధర్మాసనం, వాటిని డిస్మిస్ చేసింది.

అయితే, తాము లేవనెత్తిన కొన్ని కీలక అంశాలపై సీబీఐ సరైన దర్యాప్తు చేయలేదని సునీత తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ధర్మాసనం... కేసులోని అంశాలు లేదా ఆధారాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే నేరుగా ట్రయల్ కోర్టునే ఆశ్రయించాలని సూచించింది. సెక్షన్ 207 కింద ట్రయల్ కోర్టులో దాఖలైన అన్ని పిటిషన్లను పరిశీలించి, విచారణను పూర్తి చేయాలని ఆదేశించింది.

ఈ కేసులో జాప్యాన్ని నివారించేందుకు సుప్రీంకోర్టు ఒక కీలక కాలపరిమితిని విధించింది. ట్రయల్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న అన్ని పిటిషన్లపై నాలుగు వారాల్లోగా విచారణ ముగించి, తగిన తీర్పు వెలువరించాలని ఆదేశించింది. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ ఒక నెల గడువుతో, వివేకా హత్య కేసులో రాబోయే 30 రోజులు అత్యంత కీలకం కానున్నాయి. ప్రధాన నిందితులు, కుట్రదారుల విషయంలో ట్రయల్ కోర్టు ఎటువంటి నిర్ణయం తీసుకోబోతుందనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లోనూ ఆసక్తికరంగా మారింది.

# ఉగాదికి సామూహిక గృహప్రవేశాలు..

ఆంధ్రప్రదేశ్ లో ఉగాది కానుకగా సామూహిక గృహప్రవేశ కార్యక్రమం నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2.50 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని ఆయన తెలిపారు. ఈ మేరకు ఈ రోజు సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పాలనలో గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చామని గుర్తుచేశారు. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు, పథకాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయని.. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని, పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు సూచించారు. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా అమలు చేయాలని చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను మరింత తగ్గిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ట్రూఅప్ పేరిట ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారని చంద్రబాబు విమర్శించారు. కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టాక ట్రూడౌన్ చేశామని, విద్యుత్ చార్జీల భారం మరింత తగ్గించేందుకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

# చంద్రబాబు ఉప ప్రధానా?.. జగన్ రియాక్షన్ వైరల్!

- మొదటి పేజి తరువాయి
సోషల్ మీడియాలో చంద్రబాబు జాతీయ రాజకీయ ప్రవేశంపై విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన పదవిని వదులుకుని రాజ్యసభకు వెళ్లవచ్చనే వార్తల నేపథ్యంలో చంద్రబాబు కూడా అదే తరహాలో ఏపీ సీఎం పదవిని వదిలి కేంద్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలోనే ఆయన ఉప ప్రధాని అవుతారనే ప్రచారం కూడా జోరందుకుంది. ఈ ప్రచారంపై జగన్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# జగన్ చిట్టా కేంద్ర ప్రభుత్వం వద్ద ఉంది

- మొదటి పేజి తరువాయి
ఛిన్నాభిన్నం చేశారు" అని కలిశెట్టి ఆరోపించారు. జగన్ చిట్టా మొత్తం కేంద్రం వద్ద ఉందని, ఆయన ఢిల్లీకి లేఖలు రాసినా ప్రయోజనం ఉండదని అన్నారు.ఐదేళ్ల పాలనలో నకిలీ మద్యం విక్రయాల ద్వారా జగన్ ప్రభుత్వం మహిళల మాంగల్యాలను తెంపిందని కలిశెట్టి విమర్శించారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా జగన్ ఇప్పుడు సంస్కరణల గురించి మాట్లాడుతున్నారని, ఆయన ప్రెస్ మీట్లు పెట్టుకోవచ్చు కానీ ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హితవు పలికారు.డిప్యూటీ సీఎం చెప్పినట్టు పవన్ కల్యాణ్ చెప్పినట్లుగా భవిష్యత్తు తరాల సంపద కోసం చంద్రబాబు పాలన అవసరమని, అందుకే కూటమి ప్రభుత్వం ఏర్పడిందని కలిశెట్టి పేర్కొన్నారు. పవన్ వ్యాఖ్యలతో జగన్ గుండెల్లో గుబులు మొదలైందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఒకటో తేదీనే జీతాలు, పింఛన్లు ఇస్తోందని.. తల్లికి వందనం, ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్ వంటి పథకాలతో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమిపై అనవసర ఆరోపణలు చేయడం జగన్ మానుకోవాలని ఆయన హెచ్చరించారు.

## ఇరాన్‌తో యుద్ధం త్వరలో ముగుస్తుంది.. నేనెప్పుడు అనుకుంటే అప్పుడే ఆగిపోతుంది


- మొదటి పేజి తరువాయి
త్వరలో యుద్ధం ముగుస్తుందని వ్యాఖ్యానించారు. యాక్సియోస్‌తో ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, నేను ఎప్పుడు యుద్ధం ముగియాలనుకుంటే అప్పుడే ముగుస్తుందని అన్నారు. తమ ఆపరేషన్‌లో ఇరాన్ లక్ష్యాలను అన్నింటిని ఛేదించామని అన్నారు. మరోవైపు, ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ అంతకుముందు రోజు చేసిన వ్యాఖ్యలు విరుద్ధంగా ఉన్నాయి. అవసరమైనంత వరకు, తమ లక్ష్యాలను సాధించే వరకు యుద్ధం కొనసాగుతుందని కాట్జ్ తెలిపారు. ఈ ఆపరేషన్‌ను ఇంత సమయంలో ముగించాలనే కాలపరిమితి ఏదీలేదని తెలిపారు.

# వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్‌పై చీటింగ్ కేసు: చర్చి ట్రస్ట్ పేరుతో రూ. 25 లక్షల మోసం

వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ మరోసారి చట్టపరమైన చిక్కుల్లో చిక్కుకున్నారు. చర్చి ట్రస్ట్ పునరుద్ధరణ పేరుతో భారీ మొత్తంలో డబ్బు తీసుకుని మోసం చేశారనే ఆరోపణలపై విజయవాడలోని సూర్యారావుపేట పోలీసులు ఆయనపై చీటింగ్ కేసు నమోదు చేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.కేసు వివరాల్లోకి వెళితే, కాకినాడకు చెందిన సీబీఎన్సీ (CBNC) చర్చి ట్రస్ట్ సభ్యులు, దాని రెన్యువల్ కోసం 2021లో అప్పటి ఎంపీ నందిగం సురేశ్‌ను ఆశ్రయించారు. ఈ పని పూర్తి చేయడానికి సురేశ్ రూ. 25 లక్షలు డిమాండ్ చేశారని, ఆ మేరకు ఉద్దండరాయునిపాలెంలోని ఆయన నివాసంలో నగదు అందజేసినట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే, ఏళ్లు గడుస్తున్నా పని పూర్తి కాకపోవడంతో పాటు, ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే ఆయన తమను బెదిరింపులకు గురిచేశారని ట్రస్ట్ సభ్యుడు ఆరోపించారు.బాధితుడి ఫిర్యాదును స్వీకరించిన సూర్యారావుపేట పోలీసులు, మాజీ ఎంపీపై సెక్షన్ 318(4) (చీటింగ్), 351(2) (నేరపూరిత బెదిరింపు) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇప్పటికే అమరావతి భూముల వ్యవహారం, గతంలో జరిగిన దాడుల కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొని, జైలు నుంచి విడుదలైన నందిగం సురేశ్‌కు, ఈ తాజా చీటింగ్ కేసు రూపంలో కొత్త తలనొప్పి మొదలైంది.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

# ఏర్పేడు జడ్పీహెచ్ఎస్‌లో ప్రగతి సి ఆర్ వై స్టెమ్ సెంటర్ సందర్శన -- విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ





ఏర్పేడు,పెన్ పవర్, మార్చి,11: తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం ఏర్పేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రగతి సి ఆర్ వై సంస్థ ఏర్పాటు చేసిన స్టెమ్ సెంటర్‌ను సంస్థ డైరెక్టర్ కె.వి. రమణ సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటర్, టెన్త్ క్లాస్ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి స్టెమ్ సెంటర్ ఉపయోగాలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్టెమ్ సెంటర్ ద్వారా సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం పరీక్షల సమయం కావడంతో విద్యార్థులు బాగా చదివి పరీక్షలను విజయవంతంగా రాయాలని సూచించారు. పరీక్షలకు ప్రశాంతంగా అరగంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బందితో కలిసి విద్యార్థులకు పరీక్ష కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రగతి సంస్థ ఏర్పేడు మండల కోఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ, ప్రగతి సంస్థ ఏర్పేడు జడ్పీహెచ్ఎస్‌కు స్టెమ్ సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగం కలుగుతోందన్నారు. దీనివల్ల విద్యార్థుల జ్ఞాన సామర్థ్యం పెరిగి, ఇంటర్ విద్యార్థులు సాంకేతిక గ్రూపుల్లో ఉత్తీర్ణత సాధిస్తున్నారని తెలిపారు. స్టెమ్ సెంటర్ ఏర్పాటుకు సహకరించిన ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి. రమణకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముని లక్ష్మీ మాట్లాడుతూ, స్టెమ్ సెంటర్ ఏర్పాటు తర్వాత సైన్స్ విద్యార్థుల శాతం గణనీయంగా పెరిగిందన్నారు. స్టెమ్ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు ప్రత్యక్షంగా సైన్స్ బోధించడం సులభమైందని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సహకారం అందించిన ప్రగతి స్టెమ్ సంస్థకు మరియు సన్ టీవీ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ప్రగతి సంస్థ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


# 'పది'లో టాప్ అయితే రూ.5 వేల బహుమతి -- పేద విద్యార్థులకు అండగా డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు





శ్రీకాళహస్తి,పెన్ పవర్, మార్చి,11: శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు ప్రోత్సాహం అందించారు. భాస్కర్ పేట, పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న 65 మంది విద్యార్థులకు బుధవారం పరీక్షా సామాగ్రిని ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదవ తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో కీలకమైన మలుపు అని పేర్కొన్నారు. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదని, ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందని, సరైన ప్రోత్సాహం లభిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. అలాగే, ఈ ఏడాది శ్రీకాళహస్తి మండలం మరియు పట్టణంలోని మొత్తం 546 మంది విద్యార్థులకు పదవ తరగతి పరీక్షా సామాగ్రిని అందజేశామని తెలిపారు. విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు మండలం, పట్టణ స్థాయిలో పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.5,000 నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎవ్వరూ చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. పరీక్షా సామాగ్రిని అందుకున్న విద్యార్థులు తమపై నమ్మకం ఉంచి సహకరిస్తున్న డాక్టర్ కోటేశ్వరబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ, కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# భక్తి శ్రద్ధలతో నల్ల గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు



శ్రీకాళహస్తి,పెన్ పవర్,మార్చి,11: శ్రీకాళహస్తి పట్టణంలోని బహుదూర్‌పేట కంఠ వీధిలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ నల్ల గంగమ్మ దేవత ఆలయంలో జరుగుతున్న జాతర ఉత్సవాల సందర్భంగా ఆలయ చైర్మన్ కంట రమేష్ మరియు కమిటీ సభ్యులు బాలు, ఢిల్లీ బాబు కలిసి అమ్మవారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పుష్పాలతో అలంకరించి నైవేద్యాలు సమర్పించారు. అమ్మవారి కటాక్షం ఎల్లప్పుడూ భక్తులపై ఉండాలని ప్రార్థిస్తూ, గ్రామ ప్రజలు సుఖశాంతులతో, ఐశ్వర్యాల తో ఉండాలని వారు కోరుకున్నారు. జాతర సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా కనిపించింది. భక్తులు "అమ్మవారి జై" నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. నల్ల గంగమ్మ అమ్మవారిని దర్శించుకుంటే కష్టాలు తొలగి, శుభాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తున్నారు. ఈ జాతర ఉత్సవాలు భక్తుల భక్తి భావాలతో, మంగళ వాయిద్యాల నడుమ ఆధ్యాత్మిక వాతావరణం లో కొనసాగుతున్నాయి.

# జిల్లాలో పారిశ్రామిక పురోగతికి సహకరించండి



నెల్లూరు పెన్ పవర్ మార్చి 11. కేంద్ర భారీ పరిశ్రమలశాఖ మంత్రి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి అనేక వనరులు, అవకాశాలు ఉన్న నెల్లూరు జిల్లాలో పారిశ్రామిక పురోగతికి సహాయ సహకారాలు అందించాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఈ మేరకు ఢిల్లీలోని కేంద్రమంత్రి ఛాంబర్ లో ఆయనతో భేటీ అయిన సందర్భంగా జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికున్న అవకాశాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఆయనతో మాట్లాడారు. నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్ధికి సహకరించాలని విన్నవించారు. పోర్టులు, జాతీయ రహదారులు, రైల్వే లైన్లు అన్ని అందుబాటులో ఉన్న నేపథ్యంలో జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యత ఇచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.

# అమ్మవారికి సారె సమర్పించిన ఎమ్మెల్యే డా. పాశిం సునీల్ కుమార్





గూడూరు, పెన్ పవర్, మార్చి,11: చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ జాతర మహోత్సవంలో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తూర్పు కనుపూరు గ్రామంలో ఘనంగా జరుగుతున్న ముత్యాలమ్మ జాతరలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గూడూరు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించానని తెలిపారు. ప్రజలందరికీ శాంతి, సంపదలు కలగాలని అమ్మవారి కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శృంగేరి జగద్గురువులకు శ్రీకాళహస్తిలో ఘన స్వాగతం -- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి





శ్రీకాళహస్తి , పెన్ పవర్, మార్చి, 11: పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి క్షేత్రానికి విచ్చేసిన పూజ్యశ్రీ శృంగేరి జగద్గురువులకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు కలిసి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ పవిత్ర దర్శనం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి, ఆలయ ఈఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ భాను ప్రకాష్, దేవస్థాన పాలకమండలి చైర్మన్, సభ్యులు మరియు ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

దర్శనానంతరం జగద్గురు పీఠాధిపతి ఆశీస్సులు తీసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పరమేశ్వరుడి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నానని తెలిపారు.

# వ్యాధి వచ్చాక చికిత్స కన్నా.. నివారణే మేలు





బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ మార్చి 11. 14 ఏళ్లు పూర్తయిన ఆడ పిల్లలందరూ హెచ్ పి వి వ్యాక్సినేషన్ చేయించుకోవాలి. గర్భాశయ క్యాన్సర్‌ను నివారించేందుకు ముందస్తుగా 'గార్డసిల్ 4' వ్యాక్సిన్ ఒక డోస్ తీసుకోవాలి.మార్చి 11వ తేదీ నుండి మూడు నెలల పాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా వ్యాక్సినేషన్ జరుగుతుంది.జొన్నవాడలో హెచ్ పి వి వ్యాక్సినేషన్సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బుచ్చిరెడ్డి పాలెం మండలం జొన్నవాడ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి) వద్ద నివహించిన హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వ్యాధి వచ్చాక చికిత్స కోసం ఇబ్బంది పడటం కంటే.. రాకుండా ముందుగానే నివారించుకోవడం ఉత్తమమని సూచించారు. ముఖ్యంగా ఆడవారిని వేధించే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెచ్ పి వి వ్యాక్సిన్ ఒక గొప్ప రక్షణ కవచమని ఆమె పేర్కొన్నారు. మార్చి 11వ తేదీ నుండి మూడు నెలల పాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ కార్యక్రమం జరుగుతుందని 14 ఏళ్లు పూర్తయిన ఆడపి ల్లలందరూ హెచ్ పి వి టీకా తీసుకోవడానికి అర్హులని తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 15 వేల 600 మంది హెచ్ పి వి వాక్సినైజేషన్ చేయించుకునేందుకు ఆన్ లైన్ లో ఎన్ రోల్ చేసుకున్నారని తల్లి దండ్రులు తమ అనుమతి పత్రాలను అందజేసి పిల్లలకు 'గార్డసిల్ 4'వ్యాక్సిన్ ఒక మోతాదు వేయించాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు.వాక్సిన్ వేయించుకున్న వివరాలను యు-ఔఐఅ పోర్టల్‌లో నమోదు చేసి ఆన్‌లైన్ ద్వారా సర్టిఫికేట్ కూడా అందజేస్తామని, ఈ ఉచిత అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్యాన్సర్ రహిత సమాజం కోసం అందరూ సహకరించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వి సుజాత, హెచ్ పి వి వ్యాక్సినేజేషన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ అమరేందర్ నాథ్ రెడ్డి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరి, జొన్నవాడ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ అహ్మద్ బాబు, డాక్టర్ వినయ్ కుమార్ లతో పాటు బుచ్చిరెడ్డి పాళెం మండల టిడిపి మరియు కూటమి నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


# ఢిల్లీలో కూటమి ఎంపీల ఆత్మీయ కలయిక



నెల్లూరు పెన్ పవర్ మార్చి 11. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్న మంత్రి నారా లోకేష్, ఎంపీ విపిఆర్ ఢిల్లీ పర్యటనలో ఉన్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కూటమి ఎంపీల ఆత్మీయ సమావేశంలో సందడి చేశారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన నాయుడు తన నివాసంలో బుధవారం మధ్యాహ్నం ఇచ్చిన విందుకు మంత్రి నారా లోకేష్ హాజరవగా.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇతర ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ ఎంపీలందరినీ పేరుపేరునాఆప్యాయంగా పలకరించారు. మంత్రి నారా లోకేష్ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు.

# పోతిరెడ్డి పాలెం లో పలువురిని పరామర్శించిన చేజర్ల





కోవూరు పెన్ పవర్ మార్చి 11. కోవూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి యద్దలపూడి నాగరాజు కుమారుడు ఇటీవల శివైక్యం చెందగా, పోతిరెడ్డి పాలెం లోని వారి నివాసంలో నాగరాజును వారి కుటుంబ సభ్యులను, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి ఈరోజు పరామర్శించారు. పోతిరెడ్డి పాలెం గ్రామ మాజీ సర్పంచ్ మాచవరపు పుల్లయ్య కుమారుడు ఇటీవల శివైక్య చెందగా, పోతిరెడ్డి పాలెం లోని వారి నివాసంలో పుల్లయ్య ను, వారి కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి ఈరోజు పరామర్శించారు.వీరి వెంట స్థానిక నాయకులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటూరి విజయ్,ఇందుపూరు మురళి కృష్ణ రెడ్డి,గొర్రిపాటి నరసింహ, కే గోపాల్ తదితరులు ఉన్నారు.

# 240 అభివృద్ధి పనులకు మార్చి 22వ తేదీన ప్రారంభోత్సవం.





నెల్లూరు పెన్ పవర్ మార్చి 11. ప్రజలే ప్రారంభకులు.ప్రారంభోత్సవానికి ఎక్కడికక్కడ స్థానిక ప్రజలను కూటమి నాయకులు ఆహ్వానించండి. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కూటమి నాయకులను ప్రతి కార్యక్రమంలో భాగస్వాములు చేస్తున్నారు. బీజేపీ, జనసేన నాయకులు.రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 27 కోట్ల రూపాయలతో 240 పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం పై కూటమి నాయకులు మరియు కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తీర్చి తిద్దుతున్నారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.కూటమి నాయకులు అందరూ కలసికట్టుగా పనిచేసి, నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుందాం. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. అభివృద్ధి కార్యక్రమాలలో కూటమి నాయకులందరినీ కలుపుకొని పోతున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు. బీజేపీ నాయకులు మండ్ల ఈశ్వరయ్య. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కూటమి నాయకులను ప్రతి కార్యక్రమంలో భాగస్వాములుగా చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు. జనసేన నాయకులు సయ్యద్ అజాద్ జమీర్. పై కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కనుపూరు జాతరకు ప్రత్యేక పారిశుద్ధ్య ఏర్పాట్లు






గూడూరు, పెన్ పవర్, మార్చి,11: మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు కనుపూరు జాతర సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జాతరకు భారీగా భక్తులు తరలివచ్చే నేపథ్యంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ మున్సిపల్ సానిటరీ విభాగం ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా సానిటరీ ఇన్స్పెక్టర్లు ధనిరాజు, వెంకయ్య, సుమన్ ఆధ్వర్యంలో మొత్తం 30 మంది పారిశుద్ధ్య కార్మికులను కనుపూరు జాతర ప్రాంతానికి పంపించారు. జాతర ప్రాంగణం, ప్రధాన రహదారులు, భక్తులు ఎక్కువగా చేరే ప్రాంతాల్లో చెత్త తొలగింపు, శుభ్రపరిచే పనులు నిరంతరం నిర్వహించేందుకు వీరిని నియమించారు.

అలాగే ఈ కార్యక్రమానికి సానిటరీ మేస్త్రి షబ్బీర్ కార్మికులతో కలిసి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు. జాతర సమయంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా తరచూ శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులు సూచించారు. జాతరకు వచ్చే భక్తులు కూడా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చెత్త బుట్టలను ఉపయోగించి పరిశుభ్రతను కాపాడాలని అధికారులు కోరారు.

# నర్సింగ్ కళాశాల సమస్యలపై చర్చలు సఫలం : రాష్ట్ర అధ్యక్షుడు చెన్నారెడ్డి.






తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, మార్చి 11. నర్సింగ్ కళాశాల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశం నిర్వహించి పరిష్కార చర్యలు చేపట్టారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నారెడ్డి. బుధవారం ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ ఇన్స్టిట్యూషన్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతిలోని లార్విన్ హోటల్ నందు ,తిరుపతి, చిత్తూరు, అనంతపూరు, కడప, నెల్లూరు జిల్లాలోని అధ్యక్ష కార్యదర్శులతో పాటు జిల్లా సమావేశం నిర్వహించారు, నర్సింగ్ కళాశాలలు, స్కూల్స్ కి సంబంధించిన బర్నింగ్ ప్రాబ్లమ్స్, క్లినికల్ అఫిలియేషన్, స్కాలర్షిప్స్, తదితర ముఖ్యమైన అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది అన్నారు. కళాశాల సంబంధిత సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు శ్ చెన్నా రెడ్డి తో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభుదాసు, ఉపాధ్యక్షులు రాష్ట్ర ప్రసాద్ రావు, తిరుపతి జిల్లా అధ్యక్షులు వై ప్రవీణ్,కార్యదర్శి రాకేష్ కిరణ్, కోశాధికారి విజయభాస్కర్, చీఫ్ పాట్రన్ శివరామరాజు, ఉపాధ్యక్షులు రమణారెడ్డి , ఎంసెట్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ ఫాక్స్ నివారణకు హోమియో మందుల పంపిణీ




గూడూరు, పెన్ పవర్,మార్చి,11: కోట మండలం విద్యానగర్లోని శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఎం.వి. రావు ఫౌండేషన్ 18వ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు హోమియో మందులు పంపిణీ చేశారు. చందోడు గ్రామానికి చెందిన ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. వేసవి కాలంలో ఎక్కువగా వచ్చే చికెన్ ఫాక్స్ వంటి సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు హోమియో మందులను ఉచితంగా అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ నీలం సురేందర్ రెడ్డి ప్రతి విద్యార్థికి స్వయంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సీజన్లో వచ్చే చికెన్ ఫాక్స్ వంటి వ్యాధులు నివారించేందుకు ముందస్తుగా ఈ హోమియో మందులను వాడితే వ్యాధి సోకే అవకాశాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ఎం.వి. రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఈ నెల 15వ తేదీ నాటికి 11,000 సేవా కార్యక్రమాలను పూర్తి చేయబోతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ హోమియో మందులను వాడి సీజనల్ వ్యాధుల నుండి రక్షణ పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి ఎం. విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# 25 లక్షల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కోటంరెడ్డి






నెల్లూరు పెన్ పవర్ మార్చి 11. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్, పోలీస్ కాలనీ పార్క్ నందు 25లక్షల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేషన్ అధికారులు మరియు కూటమి నాయకులతో కలసి పరిశీలించిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి 30వ డివిజన్ అభివృద్ధికి 9 కోట్ల 4 లక్షల రూపాయల నిధులు కేటాయిం చాము. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. స్థానిక ప్రజల సూచనలు, అభ్యర్ధన మేరకే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రోజు చెప్పిన మాట ప్రకారం 60 రోజుల్లో 240 పనులు పూర్తి చేసి, మార్చి 3వ వారంలో కూటమి నాయకుల సమక్షంలో ప్రజలచేతే ప్రారంభోత్సవాలు చేయిస్తాం. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సారథ్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ ఆనం రామనారాయణ రెడ్డి శాసనమండలి సభ్యులు మరియు టిడిపి నెల్లూరు పార్లమెంటరీ అధ్యక్షులు బీద రవిచంద్ర నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మన్నేపల్లి రఘు, కో క్లస్టర్ ఇంచార్జ్ పల్నాటి మస్తాన్ నాయుడు, 30వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు అత్తివరపు యానదయ్య, 31వ డివిజన్ అధ్యక్షుడు కూకటి హరిబాబు యాదవ్, 31వ డివిజన్ టీడీపీ నాయకులు బత్తల కృష్ణ, టిడిపి నాయకులు ఓబుల్ రాజు, మన్నెమాల శ్రీనివాసుల రెడ్డి, జమీర్, విఘ్నేశ్వర రావు ,హాఫీజ్ హుస్సేన్ , బంకాపురి రాజేష్, ఖాజా, అజయ్, సురేష్, రాముడు, లక్ష్మణ్, ఢిల్లీ బాబు, మనోహర్, అయ్యప్ప, మస్తానయ్య, షాహుల్, ఖాదర్ ఖాన్, నజీర్, జిలానీ, గౌస్ బాషా, తురకా కృష్ణ , విజయ్ రెడ్డి , ఓరుపల్లి శ్రీధర్ రెడ్డి , విక్రమ్ ,శ్రీహరి , కామేశ్వర రావు, శేషయ్య, పెంచలయ్య, దుర్గా ప్రసాద్, కొండూరు మహేష్ , పత్తిపాటి వెంకటేశ్వర్లు (వెంకి), పెంచల ప్రసాద్, రెహ్మాన్, వెంకట రమణయ్య, ఖాదర్ మస్తాన్, శ్రీనివాసన్, భరత్, నాని, వెంకటస్వామి, చిన్న వెంకయ్య, రామచంద్రయ్య, అంకయ్య, గంగాధర్, వెంకట సుబ్బరాజు, ప్రభావతి , రుక్మిణి, జనసేన నాయకులు కరీమ్, కృష్ణవేణి, బీజేపీ నాయకులు రమణయ్య మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మొల్లమాంబ జయంతిని జయప్రదం చేయండి

## కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు పోన్నా రవికుమార్ పిలుపు



తిరుపతి/పెన్ పవర్/మార్చి 11: తెలుగు సాహిత్య చరిత్రలో తొలి మహిళా కవయిత్రిగా చిరస్థాయిగా నిలిచిన మహనీయురాలు ఆతుకూరి మొల్లమాంబ జయంతిని ఈ నెల 13వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు పోన్నా రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆతుకూరి మొల్లమాంబ తెలుగు సాహిత్యానికి అపూర్వమైన సేవలు అందించిన గొప్ప కవయిత్రి అని పేర్కొన్నారు. ఆమె రచించిన మొల్ల రామాయణం తెలుగు సాహిత్యంలో అమూల్యమైన గ్రంథంగా నిలిచిందన్నారు. సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యే భాషలో రామాయణాన్ని రచించి తెలుగు భాషకు ప్రత్యేక కీర్తి తీసుకొచ్చిన మహనీయురాలిగా మొల్లమాంబ సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మార్చి 13వ తేదీన మొల్లమాంబ గారి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మొల్లమాంబ సేవలను స్మరించుకుంటూ పుష్పాంజలి కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. అందువల్ల కుమ్మర కుల సోదరులు, శాలివాహన బంధు మిత్రులందరూ పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు పోన్నా రవికుమార్ కోరారు.

# హోటల్లో బాల కార్మికుడిని గుర్తించిన అధికారులు



ఆత్మకూరు పెన్ పవర్ మార్చి 11. గౌతమ్ కుమార్ అనే 17 సంవత్సరాల బాలుడు యూనియన్ బ్యాంక్ ఎదురుగా ఉన్న వెంగమాంబ హోటల్లో పని చేయిస్తున్నారని అతని పినతండ్రి ఫిర్యాదుచేయడంతో,ఈరోజు అకస్మికంగా అధికారులు హోటల్పై తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా అక్కడ పని చేస్తున్న బాలుడిని గుర్తించి అతన్ని రక్షించారు. అనంతరం బాలుడిని వారి బంధువులకు అప్పగించి, అతని స్వరాష్ట్రం అయినఒడిశాకుపంపించేందుకుఅధికారులు చర్యలు చేపట్టారు.హోటల్ యజమాని పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు సహాయ కార్మిక అధికారి నరహరి హరిబాబు తెలిపారు.ఈతనిఖీలలో ఐసీపీఎస్కు చెందిన సమత, శైలజ మరియుకార్మికశాఖసిబ్బంది వినోద్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పలమనేరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం




పలమనేరు (చిత్తూరు) : చిత్తూరు జిల్లా పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్పర్సన్ చాముండేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం ప్రశాంతంగా ముగిసినది. 2024-25 సంవత్సరమునకు సంబంధించి పలు పనులకు సంబంధించి 15 ఈ ఎఫ్సిజి నిధులు మంజూరు ప్రతిపాదనల, ర్యాటిఫికేషనులకు ఆమోదము తెలియజేశారు. పలమనేరు మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల పదవీకాలం ఈ నెల 17వ తేదీతో ముగుస్తుండటంతో, ఇదే చిట్టచివరి సమావేశం కావడంతో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి మున్సిపల్ కౌన్సిల్ సభ్యులను దుశ్శాలవలు, మొమెంటోలు, స్వీట్ బాక్స్ లు తో ఘనంగా సత్కరించి విందు భోజనాలు ఏర్పాటు చేశారు.

# హైవే రోడ్ల సమస్యల్ని పరిష్కరించండి

పులివెందుల. పెన్ పవర్, మార్చి, 10: వైఎస్ఆర్ కడప జిల్లాలో హైవే రోడ్లకు సంబంధించిన సమస్యల్ని పరిష్కరించాలని కేంద్ర రోడ్డు రవాణా, హైవే శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్రెడ్డి కోరారు. ఆ మేరకు బుధవారం ఢిల్లీలో ఆయనకు రాతపూర్వకంగా తెలిపారు. విజయవాడ నుంచి బెంగళూరు హైవే రోడ్డుకు సంబంధించి జిల్లాలో భూములు కోల్పోయిన రైతులు సమస్యలతోపాటు ఎక్కడ జంక్షన్ ఏర్పాటు చేస్తే ప్రజలకు అందుబాటులో ఉంటుందో తదితర వాటి గురించి వివరించారు.

# కిశోర బాలికలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 11 జలదంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వైద్యాధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కిశోర బాలికలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ ( గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నివారణ టీకా ) కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులిగుంట మధుమోహన్ రెడ్డి, జలదంకి ఎంపీటీసీ కుట్టు బోయిన మాధవరావులు హాజరై హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో ఖరీదైన ఈ వ్యాక్సినేషన్ను కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం 14 సంవత్సరాలు నిండి 15వ సంవత్సరం జరుగుతున్న కిశోర బాలికలకు ఒక డోసు హెచ్ పి వి వ్యాక్సినేషన్ను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని కిశోర బాలికలు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని సూచించారు. దేశంలో ప్రతి సంవత్సరం లక్ష మంది మహిళలు ఈ క్యాన్సర్ కు గురై మరణిస్తున్నారని, ఈ వ్యాధి సోకకుండా ముందుగానే బాలికలకు హెచ్ పి వి క్యాన్సర్ నివారణ టీకాను అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ లక్ష్మి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సోమేశ్వరరావు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ హరి ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ కృష్ణవేణి డేటా ఎంట్రీ ఆపరేటర్ వాసుదేవరావు,


ఆరోగ్య సిబ్బంది, కిశోర బాలికలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మార్చి 17న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

## వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

తిరుమల/పెన్ పవర్/ మార్చి 11 తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మార్చి 19న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మార్చి 17వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.

వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా మార్చి 17న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. 16వ తేది



ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. అదేవిధంగా మార్చి 19న ఉగాది ఆస్థానం సందర్భంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడమైనది. ఈ కారణంగా మార్చి 18వ తేది విఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.

# అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి...







నాయుడుపేట, పెన్ పవర్, మార్చి 11 నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచే సే మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ సూచించారు.బుధవారం నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన నాయుడుపేట మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయుడుపేట పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన,పారిశుద్ధ్య నిర్వహణ,త్రాగునీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ తదితర కీలక అంశాలపై కౌన్సిలర్ల తోపాటు మున్సిపల్ అధికారులతో ఆమె చర్చించారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వ సత్వరమే పరిష్కరించి,నాయుడుపేటను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక వైస్ చైర్మన్ లు షేక్ రఫీ, జలదంకి వెంకట కృష్ణారెడ్డి, కమిషనర్ షేక్ ఫజులుల్లా, పలువురు అధికారులు,కౌన్సిలర్లు,స్థానిక నాయకులు,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్లాటెడ్ సర్వ దర్శనం టోకెన్లు, రూ.300 ప్రత్యేక దర్శనం టికెట్లు కలిగిన భక్తులకు నిర్దేశిత సమయంలోనే అనుమతి.

తిరుమల/పెన్ పవర్/మార్చి 11 స్లాటెడ్ సర్వ దర్శనం టోకెన్లు, రూ. 300 ప్రత్యేక దర్శనం టికెట్లు కలిగిన భక్తులను వారికి కేటాయించిన స్లాట్ ప్రకారం నిర్దేశిత సమయంలోనే అనుమతించడం జరుగుతుందని టీటీడీ స్పష్టం చేస్తోంది. ఈ నిబంధనను సోమవారం నుండి టీటీడీ కఠినంగా అమలు చేస్తోంది. భక్తులు తమకు కేటాయించిన సమయానికంటే ముందుగా వచ్చి ఇబ్బంది పడవద్దు. అలాగే సమయం పాటించే భక్తులను ఇబ్బంది పెట్టవద్దు. భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు టీటీడీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని దృష్టిలోఉంచుకుని తమకు



కేటాయించిన సమయానికేక్యూలైన్ల వద్దకు చేరుకోవాలనిభక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

# ఈ ఆదివారం అయినా... సమస్యను అధికమిస్తారా...?

వెదురుకుప్పం (చిత్తూరు జిల్లా) : పెన్ పవర్, మార్చి 11 రోడ్డుపైనే వాహనాలు అడ్డదిడ్డంగా పార్కింగ్. రహదారికి ఇరువైపుల అక్రమనలు. అధికారుల చర్యలు నామమాత్రం. ఇష్టానుసారంగా అడ్డదిడ్డంగా షాపుల ముందర వాహనాలు నిలుపుదల. వచ్చి వెళ్లే వారికి తీవ్ర ఇబ్బందులు. ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు మీడియా ముందుకు వచ్చారు. ఇందుకు సంబంధించి పాఠకులకు తెలిపే ప్రయత్నంలో ప్రజాశక్తి...

చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం పరిధిలో వెదురుకుప్పం మండలం పచ్చికాపల్లం పంచాయతీ, ప్రధాన వాణిజ్యసముదాయం. ఇక్కడ ట్రాఫిక్ సమస్య రోజురోజుకు జటిలమవుతుంది. తిరుపతి పుత్తూరు చిత్తూరు పక్క రాష్ట్రమైన పల్లి పట్టు, కు రాకపోకలు సాగించాలంటే ప్రధాన మార్గం ఇదే... పక్క రాష్ట్రమైన కర్ణాటకకు, తమిళనాడుకు వెళ్లాలంటే ఇదే రహదారి. పల్లిపట్టు నుంచి తిరుపతికి, తిరుమలకు భక్తులు ఈ మార్గం ద్వారానే వెళుతుంటారు. రోడ్డుపైన వాహనదారులు ఇష్టానుసారంగా అడ్డదిడ్డంగా షాపు ల ముందు ద్విచక్ర వాహనాలను, సిమెంట్ లోడ్ తో వచ్చిన లారీలను, షాపులకు కావలసిన సరుకులతో వచ్చిన లారీలను రోడ్డుపైన నిలిపి అన్లోడింగ్ చేస్తుంటారు. స్థానిక సమస్యలను ఆ యజమానులు అస్సలు పట్టించుకోరు. దీనికి తోడు ఇరువైపులా దుకాణాదారులు అక్రమాలతో రోడ్డును సైతం ఆక్రమించుకొని ముందుకు వస్తున్నారు స్థానికులు చెబుతున్నారు. సుమారుగా 20 అడుగులు వెడల్పుతో రోడ్డు ఉంది. ఇక వాహనాలు పార్కింగ్. ట్రాఫిక్ సమస్య ఎట్లా ఉంటుందో పాఠకులకు ఇట్టే అర్థమవుతుంది. గంటల తరబడి ట్రాఫిక్ సమస్య వారంలో ఒక రోజు అయినా కచ్చితంగా ఉంటుంది. అది ఆదివారం రోజే... ఆరోజు సంత. ఈ సంత రోడ్డుపైనే జరుగుతుంది. ఇక ప్రయాణం ఎలా సాగించాలి. స్థానికుల ప్రశ్న. దీనికి సమాధానం అధికారులే చెప్పాలని చెబుతున్నారు. పచ్చికాపల్లం లో రోడ్డు విస్తరణ పనులు ఉన్నప్పటికీ ముందుకు సాగలేదు. ఎందుకు అర్థం కాదు. అధికారులు స్పందించి స్థానికులకు ట్రాఫిక్ సమస్య నుంచి విముక్తి కలిగించాలని కోరుతున్నారు. పరిష్కరిస్తారా లేదా వేచి చూడాలని చెబుతున్నారు.

నగిరి డిఎస్పి.. స్థానికులు, దుకాణదారులతో సమావేశం

నగిరి డిఎస్పీగా విధులు నిర్వహించిన మహమ్మద్ అజీజ్ గతంలో స్థానికులు, నాయకులు, దుకాణదారులను పచ్చికాపల్లం మహాభారతం గుడి ఆవరణంలోకి పిలిపించుకుని సమావేశం ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యపై అవగాహన కల్పించారు. రెవిన్యూ అధికారులు, ఎంపీడీవో సిబ్బంది, పోలీస్ యంత్రాంగంతో కలిసి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. సమస్య కొంతకాలం సజావుగా సాగింది స్థానికులు



సంతోషించారు. మరలా మొదటికి వచ్చింది దుక్కిస్తున్నారు.

పర్యవేక్షణ లోపం

స్థానికంగా ఉన్న విధులు కుప్పం పోలీసులు పచికాపలంలో ట్రాఫిక్ సమస్య ఉందని తెలుసు అయినా ఆదివారం అయితే ఎవరు అటువైపు పైన రారు దీంతో వాహనదారులు సంతలో రోడ్డుపైనే వాహనాలను అడ్డ దిడ్డంగా పెట్టి ట్రాఫిక్ కు ఇబ్బంది కల్పిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు పర్యవేక్షణ లోపం కొరవడిందని విమర్శలు వినిపిస్తున్నాయి.


సమస్య... సవాల్

ట్రాఫిక్ సమస్య పోలీస్ యంత్రాంగానికి రెవెన్యూ యంత్రాంగానికి అధికారులకు పెను సవాలుగా మారిందని స్థానికులు విమర్శిస్తున్నారు. రోజు రైతులు తమ పండించిన పంటను పట్టణాలకు వెళ్లి విక్రయించుకోవడానికి వెళుతుంటారు. ఉద్యోగస్తులు విధులు నిర్వహించడానికి మండలం వైపు వస్తూ ఉంటారు. ట్రాఫిక్ లో ఇరుక్కుంటే ఇటు ఉద్యోగానికి లేటు. అటు మార్కెట్లో రైతులు తమ పండించిన పంటను అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు. ఈ ట్రాఫిక్ సమస్య పెను సవాలుగా మారింది. అధికారులు చెబుతున్నారు.

అధికమిస్తాం... హనుమంతప్ప సిఐ కార్వేటినగరం

పచ్చికాపల్లంలో ట్రాఫిక్ సమస్యను పై స్థాయి అధికారులతో చర్చించి అధికమిస్తామని కార్వేటినగరం సిఐ హనుమంతప్ప ను వివరణ కో మీడియాకు తెలిపారు.

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి



ప్రొద్దుటూరు పెన్ పవర్, మార్చి 11 పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుండి రాజీవ్ సర్కిల్ వరకు ర్యాలీ కొన సాగింది. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున దేశంలో మహిళలకు గ్యాస్ ధరలు పెంచి కానుకగా అందించారని విమర్శించారు. ఇందుకు నిరసనగా మహిళలు తలమీద సిలిండర్లు పెట్టుకొని నిరసన తెలిపారు. వెంటనే గ్యాస్ ధరలు, బం గారు ధరలు తగ్గించాలన్నారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బాబు, సర్వేశ్వరి, సిఐటియు పట్టణ కార్యదర్శి విజరుకుమార్, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సాల్మన్, కోశాధికారి రాఘవ, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు శేఖర్, డివైఎఫ్ఐ కార్యదర్శి విశ్వనాథ్, ఐద్వా పట్టణ కార్యదర్శి ప్రేమ, అధ్యక్షులు విజయ ఝాన్సీ, లక్ష్మీదేవి, కళావతి, లక్ష్మీ, నిర్మల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమస్యలు పరిష్కరించకుండా అరెస్టులు దుర్మార్గం సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతి యుతంగా నిరసన తెలియజేస్తుంటే వాటిని పరిష్కరించకుండా అరెస్టులు చేయ డం దుర్మార్గమని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి విజయకుమార్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికులతో కలిసి బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రిమ్స్‌లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ చేస్తున్న ఆమరణ దీక్షను పోలీసులు బలవంతంగా విరమింపజేసి, ఆస్పత్రికి తరలించారన్నారు. వారి సమస్యలు పరిష్కరించకుండా ఇలా చేయడం అన్యాయమన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించలేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని వారు హెచ్చ రించారు. కార్యక్రమంలో కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు రాఘవ, అధ్యక్షులు రత్తమ్మ, ప్రధాన కార్యదర్శి కళావతి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహులు, మహిళా సంఘాల నాయకులు విజయ కుమారి, గోకుల ప్రేమ్, కార్మికులు పాల్గొన్నారు.

# వయోపరిమితి జిఓను తక్షణం రద్దు చేయాలి

ప్రత్తిపాడు పెన్ పవర్, మార్చి, 10:సిహెచ్‌సి శానిటేషన్ అండ్ సెక్యూరిటీ వర్కర్స్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తీసుకుని వచ్చిన కార్మికుల 50 ఏళ్ల వయోపరిమితి, చదువు నిబంధన జిఓను రద్దు చేయాలని స్థానిక ప్రభుత్వాసుపత్రి ముందు కార్మికులు జిఒ కాపీలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ 50 ఏళ్లు దాటిన శానిటేషన్, సెక్యూరిటీ వర్కర్స్ అనర్హులని కూటమి ప్రభుత్వ పెద్దలు రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఎపి మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (ఎపిఎంఎస్ఐడిసి) ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో 50 ఏళ్లు పైబడిన వారిని తొలగించాలని నిర్ణయం చేశారన్నారు. సిఎం చంద్రబాబు స్నేహితుడినని చెప్పుకునే భాస్కర్ నాయుడు అనే కాంట్రాక్టర్ పద్మావతి హాస్పిటాలిటీ అండ్ ఫెసిలిటీస్ మేనేజ్మెంట్ సర్వీసెస్ తరపున ఈ ఘనకార్యానికి పాల్పడ్డారన్నారు. తిరుపతి, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో ఈ కాంట్రాక్టు తమకు దక్కిందని ప్రభుత్వ ఆదేశాల మేరకు పారిశుధ్య కార్మికులుగా కొనసాగాలంటే కనీస విద్యార్హత 8వ తరగతి, 50 ఏళ్ల వయస్సు లోబడి ఉండాలని పైపేర్కొన్న జిల్లాల్లో మూకుమ్మడిగా దశాబ్దాల తరబడి పని చేస్తున్న కార్మికులను ఒక కలం పోటుతో తొలగించారన్నారు. డిగ్రీ లేని సూపర్వైజర్లను తొలగించడం అన్యాయమన్నారు. ఇదే పరిస్థితి అన్ని జిల్లాలలో నెలకొని ఉందని, వందలాది కుటుంబాలను చట్టవ్యతిరేకంగా వీధుల




పాలు చేసే హక్కు భాస్కర్ నాయుడికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఆదేశాల అనుసారం కార్మికులకు కనీస వేతనం రూ. 26,000లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిహెచ్‌సిలో సెక్యూరిటీ వర్కర్స్‌కు 4 నెలలు జీతాల్లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి మెడిటేషన్ అండ్ సెక్యూరిటీ వర్కర్స్ యూనియన్ గంజి కామేశ్వరరావు, పిట్ట రాజు, వీర్రాజు, ఇ.సత్తిబాబు, కె.నాగేశ్వరరావు, ఎం.సూరిబాబు, సాయి, ఎ.రామలక్ష్మి, సూర్యావతి, వీరలక్ష్మి, బి.గణికమ్మ, కె.సతీష్ కుమార్ పాల్గొన్నారు.


# సత్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన



రావులపాలెం :పెన్ పవర్, మార్చి 11 మండలంలోని పొడగపల్లి ఉప్పలపాటి జానకియమ్మ అన్నదాన సత్రం నూతన భవన నిర్మాణానికిఎంఎల్ఎబండారు సత్యానందరావు బుధవారంశంకుస్థాపన చేశారు.సత్రం ఛైర్మన్ గోపిశెట్టి సత్యనారాయణ సత్తిపండుఅధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ మాట్లాడారు. కొన్ని దశాబ్దాల క్రితం అన్నార్తులు, బాటసారులకు ఆకలి తీర్చాలనే లక్ష్యంతో వందలాది ఎకరాలను దానం చేసి అన్నదాన సత్రం నిర్మించిన మహోన్నత వ్యక్తి ఉప్పలపాటిజానకియమ్మఅని కొనియాడారు. పుష్కరాల నేపథ్యంలో ఆలయాలను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి ప్రసాద్, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కేతా శ్రీనివాస్, కూటమి నాయకులు మాసాబత్తుల ఆనందరావు, కాసా విజయసాగర్, అల్లూరి పెదకృష్ణంరాజు, నీటి సంఘం ఉపాధ్యక్షుడు భూపతిరాజు రామరాజు, దేవస్థానంఛైర్మన్ కోళ్ల గోపాలరావు,సత్రంఇఒమీసాలరాధాకృష్ణ,ధర్మకర్తలు పాల్గొన్నారు.

# రైల్వే బిట్రగుంట తలరాతను మార్చగలిగేది ఒక్క చంద్రబాబే

నెల్లూరు పెన్ పవర్, మార్చి, 11: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం లోని బిట్రగుంట రైల్వే స్టేషన్ లో నెలల్లోనే రైల్వే పరిశ్రమ వందల కోట్ల విలువైన ఆస్తులు 750 ఎకరాల (సకల సౌకర్యాల) స్థలం రైల్వే బిట్రగుంట చాలామందికి తెలుసు. దేశంలోనే పేరు పొందిన లోకో షెడ్ ఇక్కడుండేది. వేలాది మంది కార్మికులు పనిచేసేవారు.దీన్నే లిటిల్ ఇంగ్లాండనేవారు. రైల్వే కంటోన్మెంటని కూడా పిలిచేవారు . కాలపురోగతిలో డీజిల్,ఎలక్ట్రిక్ ఇంజన్ల రాకతో లోకో షెడ్ అవసరం తీరింది. సహజంగానే మూతపడింది. రైల్వే షెడ్ వల్ల ప్రఖ్యాతి పొందిన రైల్వే బిట్రగుంట ఇప్పుడు అజ్ఞాతంగా ఉంది. వందల ఎకరాల భూములు, రూ. వందల కోట్ల రూపాయల ఆస్తులున్నాయి. అయితే ఇప్పుడు గత వైభవం పూర్తిగా కోల్పోయింది. రైల్వే మినీ నగరంగా వెలిగిన బిట్రగుంట సహాయం కోసం ఎదురుచూస్తోంది. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ దార్శనీకుడు, పరిశ్రమల స్థాపనలో మొనగాడైనా సీఎం చంద్రబాబు పరిపాలనలో కూడా నిస్సహాయంగానే మిగిలిపోయింది. కొండలు, గుట్టల్లో సైతం పారిశ్రామిక చైతన్యాన్ని నింపుతున్న చైతన్య శీలి చంద్రబాబు దృష్టిని ఆకర్షించలేక పోతోంది. ఏ పీ ని ప్రపంచ పటంలో అభివృద్ధి పధాన నిలబెట్టాలని అహరహం శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు దృష్టి తనపై పడాలని కోరుకుంటోంది. మంత్రి లోకేష్ కు పరిస్థితి తెలిస్తే బిట్రగుంట కళకళలాడిపోతుంది. కొన్ని నెలల్లోనే వెలుగులు నింపుకుంటుంది. ఆ మంచి రోజు కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తోంది. గొప్ప చరిత్ర అది ఆంగ్లేయుల పాలనా కాలం. దేశంలో రైల్వే మార్గాల నిర్మాణం ఊపందుకొన్న సమయం. బొగ్గు ఇంజన్ల రిపేర్ కోసం ఒక షెడ్డు నిర్మించాలని ఆంగ్లేయ ప్రభుత్వం భావించింది. ఈ సమయంలో బిట్రగుంట వారి దృష్టికొచ్చింది. వేగంగా పనులు జరిపి 1885లో లోకో షెడ్ నిర్మాణాన్ని పూర్తి చేసింది. అక్కడ పని చేయడానికి ఆంగ్లేయ దొరలు తరలివచ్చారు. షెడ్డుకు ఆవలి భాగంలో ఉండేందుకు అవుట్ హౌస్ లతో పాటు పేద్ద బంగ్లాలు యూరోపియన్ శైలిలో నిర్మించారు. చుట్టుపక్కలున్న వారిని కార్మికులుగా చేర్చుకున్నారు. వారికోసం క్వార్టర్లు నిర్మించారు. సకల సౌకర్యాలు కల్పించారు. 1934లో రౌండ్ హౌస్ నిర్మించారు. దీనికి రౌండ్ ఆఫ్ స్టీల్ హార్సెస్ అని పేరు పెట్టారు. ఇది స్టీమ్ ఇంజన్ దిశను మార్చే టర్న్ టేబుల్. ఆ తర్వాత మార్షల్ యార్డ్ ఏర్పాటయింది. దేశంలోని రెండు అద్భుతమైన లోకో షెడ్లలో బిట్రగుంట కూడా ఒకటి.. నెల్లూరు, కడప, చిత్తూరు తదితర ప్రాంతాల నుంచి పలువురు కార్మికులుగా చేరారు. వారికోసం అన్ని సౌకర్యాలతో మరిన్ని ఇళ్ళను నిర్మించారు. అప్పట్లో ఆంగ్లేయులు ఇంజన్ పైలట్లు, గార్డులుగా ఉండేవారు. మంచి సౌకర్యాలు ఉండడంతో వారూ ఇక్కడే స్థిరపడ్డారు. వారికీప్రాంతం తెగ నచ్చేసింది. ఇంగ్లీష్, తెలుగు మీడియం స్కూళ్లు, హాస్పిటల్, అడుగడుగునా సాకర్, క్రికెట్ ఆడేందుకు మైదానాలు, స్నూకర్, టేబుల్ టెన్నిస్, షటిల్ కాక్ లాంటి ఇండోర్ గేమ్స్ కోసం రైల్వే ఇన్స్టిట్యూట్,అద్భుతమైన పార్క్ ఇలా ఒకటేమిటి సమస్తం సమకూరిపోయాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక కూడా ఆంగ్లేయులు కొనసాగారు. వేలాది మంది కార్మికులు రాత్రి పగలు పనిచేసేవారు. కార్మికుల పుణ్యమా అని చుట్టుపక్కల వ్యాపారాలు వెల్లువగా వెలిశాయి. లోకో షెడ్ లో పేద్ద క్యాంటీన్ ఉండేది అయినా రైల్వే స్థలంలో ఎన్నో ప్రైవేటు తాత్కాలిక హోటళ్ళు వచ్చాయి. టిఫిన్లు టీ,కాఫీలు నాణ్యంగా దొరికేవి. చుట్టుపక్కల ప్రాంతాల వాళ్ళకి మంచి ఉపాధి కేంద్రంగా మారింది. బిట్రగుంట రైల్వే ఇన్స్టిట్యూట్ ఆడిటోరియం సాంస్కృతిక నిలయంగా కూడా మారింది. నాటకాలు, సాంస్కృతిక ప్రదర్శనలు తరచూ జరిగేవి. ఇక్కడి క్రీడా మైదానాల వల్ల ఫుట్ బాల్ (సాకర్) ఆట బాగా రాణించింది. పదికి తగ్గకుండా ఉన్న ఫుట్ బాల్ మైదానాలు జాతీయ, అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారులను తయారు చేశాయి. ప్రతి ఏడాది జాతీయస్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ జరిగేది. దేశంలోని పలు రాష్ట్రాల టీములు ఫుట్ బాల్ టోర్నమెంట్ కోసం వచ్చేవారు. అలాగే ఆల్ ఇండియా క్యారమ్స్ పోటీలు కూడా



జరిగేవి. బిట్రగుంట సాంస్కృతిక, క్రీడా వైభవాన్ని చవి చూసింది. ఇలా ఉండగా డీజిల్, ఎలక్ట్రిక్ ఇంజన్ల ప్రవేశం జరిగింది. దీంతో ఒక్కసారిగా బిట్రగుంట వైభవం మసకబారింది. ఇక్కడ పనిచేస్తున్న 2500 మందిలో సర్వీస్ చివరిలో ఉన్న కార్మికులను పి.ఓ.హెచ్ (పిరియాడికల్ ఓవర్ హాలింగ్),లి లివ్యాగన్ రిపేర్ డిపో లో ఉంచారు. మిగతా వారిని క్రమేణ ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. వారు రిటైర్ అయ్యాక అవి కూడా మూతపడ్డాయి. చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఉపాధి పోయింది. కార్మికుల ఇళ్ళు ఖాళీగా మారిపోయాయి. కార్యాలయాలు బోసిపోయాయి. ఒక్క మాటలో రైల్వే బిట్రగుంట కళ తప్పింది. బిట్రగుంట లో ఏమేమున్నాయి నెల్లూరు (పలనాడు జ్యోతి) మార్చి 11 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం బిట్రగుంట రైల్వే స్టేషన్ పరిధిలో ఉన్న 750 ఎకరాల విలువైన సకల సౌకర్యాల ఖాళీ స్థలముందినిర్వహణ డిపోతో కూడిన కార్యాలయ భవనాలు మార్షలింగ్ యార్డ్ వెయ్యి శాశ్వత నివాస గృహాలు అద్భుతమైన మంచినీటి సరఫరా వ్యవస్థ (పంపింగ్ హౌస్ లతో సహా)అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే ప్రమాద, వైద్య సహాయ (వాహనాలతో సహా) వ్యవస్థ అధికారుల విశ్రాంతి గృహాలు రైల్వే పైలట్లు, గార్డుల బస కోసం నిర్మించిన భవనాలు సరుకు రవాణా రైళ్లకు ప్రత్యేక ఏర్పాటు రైల్వే (ఉద్యోగులు, పెన్షనర్ల కోసం) ఆసుపత్రి విశాలమైన పార్కు విశాలమైన ఆట మైదానాలు రైల్వే ఇన్స్టిట్యూట్ (స్నూకర్, టేబుల్ టెన్నిస్, క్యారమ్స్, షటిల్ కాక్, లైబ్రరీ) ఆడిటోరియం (శుభకార్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల కోసం) బిట్రగుంట లో అధునాతనమైన రైల్వే స్టేషన్ బిట్రగుంటను ఆనుకునే 16వ నెంబర్ జాతీయ రహదారిలి దగదర్తి ఎయిర్ పోర్ట్ 22 కిలోమీటర్లే రామాయపట్నం పోర్ట్ 37 కిలోమీటర్లు కృష్ణపట్నం పోర్ట్ 74 కిలోమీటర్లు నెల్లూరు రైల్వే స్టేషన్ 45 కిలోమీటర్లు రైల్వే పరంగా కోట్లాది రూపాయల ఆస్తులు, సౌకర్యాలు కలిగిన బిట్రగుంట బంగారు బాతు ఇక్కడ ఏ పరిశ్రమ ఏర్పాటు చేసినా అది బంగారు గుడ్లను (లాభాలను) ఇస్తుంది. ఇక్కడ పనిచేసి రిటైర్ అయిన ఉద్యోగులు, కార్మిక నేతలు బిట్రగుంట అధోగతి గురించి కుమిలిపోతున్నారు.ఒక వెలుగు వెలిగిన రైల్వే మినీ నగరం ఎందుకు కొరగాకుండా పోతోందని ఆందోళన చెందుతున్నారు. బిట్రగుంట అభివృద్ధి కమిటీ నేతలు, కార్మిక నేతలు పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు నివేదించారు. అయినా ఫలితం లేదు. ఏమేమి ఏర్పాటు చేయొచ్చు భారత్ లో ప్రవేశించనున్న బుల్లెట్ రైళ్ల తయారీ యూనిట్ వందే భారత్ కోచ్ ల తయారీ యూనిట్ చెన్నై ఐసిఎఫ్ (ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ) కు అనుబంధంగా కోచ్ ల తయారీ యూనిట్ (చెన్నై ఐసిఎఫ్ లో స్థలాభావం వల్ల ఉత్పత్తికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

# వెంచర్లు లేఅవుట్లు వేసినా కొన్నా నేరమే సెక్రటరీ

## పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం శిక్ష అర్హులు

## వెంచర్ల ముందు ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన పంచాయతీ అధికారులు



చుంచుపల్లి: పెన్ పవర్, మార్చి, 11: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా వెంచర్లు వేసి అమాయక ప్రజలను ఆకర్షించడానికి అన్ని అనుమతూలు ఉన్నాయంటూ ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నారు 1/70 యాక్ట్ తుంగలో తొక్కుతూ అక్రమ వెంచర్లు,ప్లాట్ ఫర్ సేల్ అని బోర్డులతో మోసం చేస్తారు జాగ్రత్త అనే టైటిలతో దినపత్రికలలో ప్రచూరించిన కథనానికి స్పందించిన మండల పంచాయతీ అధికారులు చుంచుపల్లి తండా గ్రామ పంచాయితీ పరిధిలో మెడికల్ నర్సింగ్ కాలేజీ ముందు వేసిన వెంచర్లలో బుధవారం చుంచుపల్లి తండా పంచాయితీ సెక్రటరీ సత్యనారాయణ అక్రమ లే అవుట్లు వెంచర్లు గ్రామపంచాయతీ అనుమతి లేకుండా వేసినవని వీటిని ఎవరైనా కొనుగోలు చేసిన విక్రయించిన ఎటువంటి నిర్మాణాలు చేపట్టిన పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం శిక్షకుఅర్హులు అవుతారని గ్రామ ప్రజలకు చుట్టుపక్కల ప్రజలందరికీ తెలియజేసే విధంగా వెంచర్ ముందు ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగింది దయచేసి ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా మీ కష్టాన్ని వృధా చేసుకోవద్దని అనుమతులు లేని అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేయవద్దని మాయ మాటలు నమ్మి కొనుగోలు చేసినచో అనేక ఇబ్బందులు కలుగుతాయని అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసినట్టయితే వాటికి ఎటువంటి ఇంటి నెంబర్లు ఇవ్వడం కుదరదని హక్కు పత్రాలు ఉండవని ఇంటి నిర్మాణం చేయడానికి కూడా అర్హత ఉండదని కావున అక్రమ వెంచర్లలో ఎటువంటి ప్లాట్లు కొనుగోలు చేయవద్దని ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారులు తెలియ జేసినారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రజలు మోసపోకుండా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అక్రమ వెంచర్లు వేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వెంచర్లలో లోపల చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని గతంలో కూడా మెడికల్ కాలేజీ చుట్టుపక్కల ప్రభుత్వ స్థలం అన్యక్రాంతమైందని ఇప్పుడు వేసిన ఈ వెంచర్లలో కూడా ప్రభుత్వ స్థలం ఉండేమోనని సందేహం వెలిబొచ్చుతున్న ప్రజలు ఏదిఏమైనాప్పటికీ పంచాయతీ అధికారులు ధైర్యంతో ప్రజలెవరు మోసపోకూడదని ఉద్దేశంతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంతో ప్రజలకు మంచి జరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు

# ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశువు మృతి

ఏలూరు సిటీ : పెన్ పవర్, మార్చి, 11: ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో బుధవారం నవజాత శిశువు మృతి చెందింది. డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే శిశువు మృతి చెందిందని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. ముసునూరు మండలం గోపవరం గ్రామానికి చెందిన గొండ్రి నాగలక్ష్మిని ప్రసవ వేదనలతో మంగళవారం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో బంధువులు చేర్పించారు. అయితే సమయానికి శస్త్ర చికిత్స చేయలేదని, ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నవజాత శిశువు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆగ్రహానికి గురైన బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యులైన డాక్టర్లు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.

# విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచాలి




రాయచోటి పెన్ పవర్, మార్చి, 11:విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, మదింపు విధానాలను సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యమని డిఇఒ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. జిల్లాలో రెండు రోజుల వర్క్‌షాప్‌ను పట్టణంలోని అర్చన కాలేజీలో నిర్వహించారు. జిల్లాలోని 30 మండలాల నుండి ప్రతి మండలం నుంచి ఇద్దరు ఎంఇఒలు, ఇద్దరు సిఆర్‌సి హెడ్‌మాస్టర్లు, ఇద్దరు ఎస్‌జిటిలు, ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లు చొప్పున 8 మంది ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొంటు న్నారు. జాతీయ విద్యా విధానం–2020 ప్రకారం విద్యార్థుల మదింపు ప్రమా ణాలను మెరుగుపరచడం, ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి డిఇఒ సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసనంలో ఉన్న లోపాలను గుర్తించి వాటికి తగిన పరిష్కారాలను కనుగొనే విధంగా ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా 3, 6, 9వ తరగతుల విద్యార్థుల అభ్యాస సామర్థ్యా లను సమగ్రంగా అంచనా వేయడంలో ఈ వర్క్‌షాప్‌లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. డిసిఇబి సెక్రటరీ గంగాధరం మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానానికి మాత్రమే పరిమితం కాకుండా, పాఠాలలోని భావనలను లోతుగా అర్థం చేసుకునే విధంగా బోధన జరగాలని తెలిపారు. అభ్యాస ప్రక్రియలో విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపు ణ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ అసదుల్లాబాషా మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో విద్యా ప్రమాణాలను విశ్లేషించేందుకు, విద్యార్థుల అభ్యాసంలో ఉన్న బలహీనతలను గుర్తించేందుకు ఈ వర్క్‌షాప్‌లు కీలకంగా ఉపయోగపడతాయని తెలిపారు. డేటా ఆధారిత విశ్లేషణ ద్వారా విద్యను మెరుగుపర చడానికి అవసరమైన సమాచారం అందు తుందని పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం రెండు రోజులపాటు నాన్–రెసిడెన్షి యల్ విధానంలో నిర్వహించబడుతోందిన్నారు. ఉపాధ్యాయులకు మదింపు విధానాలు, అభ్యాస ప్రమాణాలు, విద్యార్థుల సామర్థ్యాల అంచనా వంటి అంశాల పై ప్రాక్టికల్ సెషన్లు, గ్రూప్ చర్చలు, కార్యాచరణ ప్రణాళికలు చేపడుతు న్నామన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, గిరిబాబు యాదవ్, శ్రీనివా సులు, పద్మావతి, శివలక్ష్మి, గోపికృష్ణ, మాస్టర్‌ట్రైనర్లు, టీచర్లు పాల్గొన్నారు.

# దిలీప్‌ను హత్య చేసిన వారిని శిక్షించాలి



కాశినాయన పెన్ పవర్, మార్చి, 11:మండల పరిధిలోని గంగనపల్లె దళితవాడకు చెందిన దిలీప్ మరణానికి నాయనపల్లెకు చెందిన శ్రావణి కుటుంబ సభ్యులే బాధ్యత వహించాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. బుధవారం ఆయన మృతులు దిలీప్ కుటుంబాన్ని పరామర్శించారు. జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. చివరి సమయంలో శ్రావణి, దిలీప్ మాట్లాడిన ఫోన్ రికార్డింగ్ కాల్స్ కూడా విన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దిలీప్‌ను శ్రావణి కుటుంబీకులు హత్యాయత్నానికి పక్కాగా ప్లాన్ వేసి పెట్రోల్ పోసి నిప్పంటించారని తెలిపారు. ఫోన్ రికార్డు విషయంలో దిలీప్ మరణ వాంగ్మూలంలో క్లుప్తంగా వివరించాడన్నారు. పోలీస్ అధికారులు నిర్లక్ష్యం తగదన్నారు. శ్రావణి కుటుంబీకులను వెంటనే అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి వారికి తగిన శిక్ష విధించాలన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని కూడా ప్రభుత్వమే ఆదుకోవాలని ఆయన అన్నారు మృతుడు దిలీప్ శ్రావణిలా ప్రేమ విషయం వాస్తవమేనని దిలీపును హత్యాయత్నం ముందు రోజు కూడా శ్రావణి తమ్ముడు మరికొందరు చంపుతామని బెదిరించడం పక్కాగా రికార్డు విన్నామన్నారు. ఇన్ని ఆధారాలున్నా పోలీసులు ఈ కేసును ఎందుకు అణగదొక్కుతున్నారని ప్రశ్నించారు. దిలీప్ కుటుంబానికి అండగా ఉంటూ పోరాటం చేస్తామని హెచ్చరించారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
'ఐదు రోజులకు'
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
పదతులు వర్తిస్తాయి

# సివిల్స్ ర్యాంకర్ రాజశేఖర్‌కు సన్మానం



మదనపల్లె . పెన్ పవర్, మార్చి, 11:మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సివిల్స్ ఫలితాలలో జాతీయ స్థాయి ర్యాంకు సాధించిన రాజశేఖర్‌ను బుధవారం స్థానిక సొసైటీ కాలనీలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఘనంగా సన్మానించారు. ఈనెల 6వ తేదిన విడుదలైన యూపిఎస్‌సి సివిల్స్‌లో జాతీయ స్థాయిలో 920 ర్యాంక్ సాధించిన రాజశేఖర్‌ను ప్రశంసిస్తూ ఆయన సతీమణి రజితతో కలిపి శాలువ, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ తాను పుట్టిన కొంత కాలానికే తల్లిదండ్రులు మరణిస్తే, పేదరికంలో ఉన్న అక్క అన్నీ తానై తాను చదువుకోవడానికి సహకారం అందించారని, ఆ దీనస్థితిలో తాను కన్న కలలను నిజం చేసుకోవడానికి మదనపల్లె లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి చైర్మన్ బోడిపాటి భాస్కర్ నాయుడు అందించిన సహాయం, సహకారాలతో విద్యనుపూర్తిచేసిసివిల్స్‌లోర్యాంక్ సాధించడానికి వీలు కలిగిందన్నారు.వారి సహకారానికి కృతజ్ఞ తలు తెలిపారు. ఆయన సేవలను జీవిత కాలం గుర్తించుకొంటానన్నారు. అనం తరం బోడిపాటి భాస్కర్‌నాయుడు మాట్లాడుతూ తల్లితండ్రులు లేకపోవడం, ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి ఇంటర్మీడియట్‌లో మంచి మార్కులు సాధించిన రాజశే ఖర్ ఆశయాన్ని గుర్తించి, ఐఐటి ప్రవేశ పరీక్ష రాయించి మంచి ప్రతిభను కనబర్చడంతో తిరిగి డిల్లీలో సివిల్స్ ప్రిపేర్ కావడానికి తాను వెన్నుతట్టి ప్రోత్సహించడం జరిగిందన్నారు.

# బాలికల రక్షణకు హెచ్‌పివి టీకా



కలకడ పెన్ పవర్, మార్చి, 11: మండల కేంద్రమైన కలకడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలికల ఆరోగ్య రక్షణ కోసం పాపిలోమా వైరస్ టీకా కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించినట్లు వైద్యాధికారి మల్లికార్జున తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు సంయుక్తంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ హెచ్‌పివై వైరస్ వల్ల గర్భాశయ ముఖ కేన్సర్ వచ్చే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఈ వ్యాధిని నివారిం చేందుకు హెచ్‌పివి టీకా చాలా ప్రభావవంతంగా పనిచే స్తుందని తెలిపారు. ముఖ్యంగా 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు ఈ టీకా వేయడం అత్యంత అవసరమని సూచించారు. మండలంలోని పాఠశాలలు, గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అర్హత కలిగిన బాలి కలకు ఉచితంగా హెచ్ పివి టీకాలు అందజేయడం జరుగుతుందన్నారు. తల్లి దండ్రులు తమ బాలికలకు ఈ టీకా వేయించేందుకు ముందుకు రావాలని వైద్య అధికారులు కోరారు. ఈ టీకా వల్ల గర్భాశయ ముఖ కేన్సర్ నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వా డీ సిబ్బంది చురుగ్గా పాల్గొని గ్రామాలలో అవగాహన కల్పించి విజయ వంతం చేయాల న్నారు.

# కేడర్ లో అసంతృప్తి..

**కాకినాడ, మార్చి 11, పెన్ పవర్:** జనసేన పార్టీఆవిర్భావ దినోత్సవం అంటే ఆ పార్టీ కేడర్‌కు ఒక పండగ. అణచివేతను ఎదిరించి, ప్రశ్నించే గొంతుకగా పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో, ఈసారి పిఠాపురం వేదికగా జరిగే వేడుకలు రాజకీయంగా పెను సంచలనం సృష్టిస్తాయని అందరూ భావించారు. కానీ, అనూహ్యంగా పార్టీ అధిష్టానం ఈ వేడుకలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం జనసైనికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.రాష్ట్ర రాజకీయాల్లో జనసేన గ్రాఫ్ పెరుగుతున్న తరుణంలో, ఈ నెల 14న పిఠాపురంలో జరగాల్సిన పార్టీ ఆవిర్భావ సభ రద్దు కావడం చర్చనీయాంశంగా మారింది. స్వయంగా అధినేత పవన్ కల్యాణ్ గతంలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఈ సభ పార్టీ బలోపేతానికి ఒక దిక్సూచిలా మారుతుందని కేడర్ ఎంతో ఆశగా ఎదురుచూసింది. కానీ, ప్రస్తుత నిర్ణయం కార్యకర్తల ఉత్సాహంపై నీళ్లు చల్లిందనే చెప్పాలి.పార్టీ అధికారికంగా చెబుతున్న ప్రధాన కారణం సభ్యత్వ నమోదు. ఇప్పటివరకు దాదాపు 8.70 లక్షల మంది సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదు గడువు రేపటితో ముగియాల్సి ఉన్నా, లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ గడువును పొడిగించే ఆలోచనలో అధిష్టానం ఉంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలాన్ని నిరూపించుకోవాలంటే గణాంకాలు ముఖ్యం కాబట్టి, సభ ఏర్పాట్ల కంటే సభ్యత్వాలపైనే పూర్తి దృష్టి పెట్టాలని పవన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.అయితే సభ రద్దు వెనుక ఇతర బలమైన కారణాలున్నాయని సమాచారం. సభ్యత్వ నమోదుతో పాటు మరికొన్ని అంశాలు కూడా ఇందుకు దోహదం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. వేలాదిగా తరలివచ్చే కేడర్‌కు ఎండ దెబ్బ తగలకుండా చూడటం అధినేత బాధ్యతగా భావిస్తున్నారు. రాష్ట్రంలో జరిగిన కల్తీ పాలు, బాణాసంచా పేలుడు ఘటనలు పార్టీ వర్గాల్లో కొంత ఆవేదనను నింపాయి. ఇలాంటి సమయంలో భారీ వేడుకలు నిర్వహించడం సబబు కాదని పార్టీ భావించి ఉండవచ్చు. పిఠాపురం పవన్ కల్యాణ్ సొంత నియోజకవర్గం కావడంతో, అక్కడ ఎలాంటి అపశ్రుతులు జరగకూడదని, అత్యంత పకడ్బందీగా మరోసారి పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించవచ్చని పార్టీ వర్గాలు అంటున్నాయి.జనసేన పార్టీకి భావోద్వేగాలే బలం. పవన్ కల్యాణ్ పిలుపు కోసం ఎదురుచూసే లక్షలాది మంది యువత, పిఠాపురం వేదికగా ఆయన ఇచ్చే పొలిటికల్ స్పీచ్ కోసం సిద్ధమయ్యారు. పార్టీని బలోపేతం చేసే క్రమంలో ఇలాంటి భారీ బహిరంగ సభలు కార్యకర్తల్లో కొత్త జోష్ నింపుతాయి. ఇప్పుడు సభ రద్దు కావడంతో, క్షేత్రస్థాయిలో కేడర్ డీలా పడిపోయింది. పార్టీ బలోపేతం ముఖ్యమే కానీ కార్యకర్తల ఆత్మీయ కలయిక కూడా అంతే ముఖ్యమనేది సగటు జనసైనికుడి ఆవేదన.నిర్ణయం కఠినంగా ఉన్నా, పార్టీ దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా పవన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. సభ రద్దుతో వచ్చిన అసంతృప్తిని పోగొట్టాలంటే, సభ్యత్వ నమోదులో రికార్డు సృష్టించడమే కాకుండా, త్వరలోనే మరో భారీ మేనిఫెస్టో సభ లేదా ప్లీనరీ లాంటి కార్యక్రమాన్ని ప్రకటించాల్సిన అవసరం ఉంది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## పార్టీ తోడు లేకుంటే మీరంతా ఎక్కడ.. చంద్రబాబు క్లాస్!

**విజయవాడ, మార్చి 11, పెన్ పవర్:** టీడీపీ అధినేత చంద్రబాబు. వివాదాస్పదంగా మారిన ఎమ్మెల్యేలకు తనదైన శైలిలో చెక్ చెప్పారు. అందరూ బుద్ధిగా ప్రవర్తించాలని లేకుంటే వేటు తప్పదని స్మూత్ గా హెచ్చరించారు. ప్రజలు కూటమి సర్కార్ పై నమ్మకముంచి గెలిపించారని.. లేదంటే మీరంతా ఎక్కడుండేవారు గుర్తుచేసుకోవాలన్నారు. ప్రధాని నరేంద్రమోడీ, తాను, పవన్ కల్యాణ్.. కలిసికట్టుగా సాగుతుంటే.. మీరు మాత్రం లేనిపోని వివాదాలతో కాలం గడుపుతున్నారని హెచ్చరించారు.చంద్రబాబు అసెంబ్లీ వేదికగానే ఎమ్మెల్యేలకు ఏకమొత్తంగా క్లాస్ ఇచ్చేశారు. ఎవరికివారు తామే బలవంతులం అనుకుంటున్నారని, అలా అయితే 2019లో ఎందుకు పరాజయం పాలయ్యారో ఆలోచించుకోవాలని చురకలు అంటించారు. తాను, పవన్ కళ్యాణ్, మోడీ ముగ్గురు కలిస్తేనే ప్రజలు విశ్వసించి ఓట్లేశారని, ఈ కూటమి సజావుగా సాగేందుకు నాయకులు కూడా కలిసి ఉండాలని తేల్చి చెప్పారు. అంతేకాదు, ఎవరైనా తమకు సొంత బలం ఉంటుందని అనుకుంటే తనకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.కూటమిలో ఉన్న పవన్, మోడీ, తాను ప్రజలకు మరింత చేరువ అవుతున్నామని, క్షేత్రస్థాయిలో నాయకులు కీచులాడుకోవడం వస్తే అది వారికే నష్టమని వ్యాఖ్యానించారు. కలివిడిగా ఉంటేనే రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. అలాకాదని అనుకుంటే అప్పుడు తెలుస్తుందని పరోక్షంగా హెచ్చరించారు. కూటమిగా ఉండాల్సిన అవసరం అందరికీ ఉంటుందని వ్యాఖ్యానించారు.నేతలు తమంత వారు లేరని భావిస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వివాదాలు కూడా అదేవిధంగా కొనసాగుతున్నాయి. గతం నుంచి వివాదాలకు దిగుతున్న నేతలు కొందరు అయితే, కొత్తగా మరికొందరు వివాదాలకు కేంద్రంగా మారుతున్నారు. దీంతో పైస్థాయిలో కూటమి నాయకుల మధ్య ఐక్యత ఉన్నప్పటికీ, గ్రౌండ్ లెవెల్లో మాత్రం ఒకింత ఇబ్బందికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.

## వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ.. 4 వారాల్లోనే తీర్పు!

**విజయవాడ, మార్చి 11, పెన్ పవర్:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం వెలువరించింది. కేసు దర్యాప్తు ముగిసినట్లు సీబీఐ స్పష్టం చేయడంతో విచారణ వేగవంతం చేయాలని దిగువ కోర్టుకు సూచించింది. నాలుగు వారాల్లో అన్ని పిటిషన్లపై విచారణ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. వివేకా కేసులో దర్యాప్తును మధ్యలోనే నిలిపివేశారని, హత్యతో మరికొందరికి సంబంధం ఉందని వివేకా కుమార్తె వైఎస్ సునీత గతంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంకోర్టు సూచన మేరకు నాంపల్లి సీబీఐ కోర్టు కేసు దర్యాప్తును తిరిగి ప్రారంభించాలని సీబీఐని ఆదేశించింది. దీనిపై సీబీఐ దర్యాప్తు జరిపినా కొత్తగా నిందితులుగా ఎవరినీ గుర్తించలేదని సుప్రీంకోర్టుకు నివేదించింది.సీబీఐ పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు వివేకా కేసులో ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సూచిస్తూ వివేకా కుమార్తె వైఎస్ సునీత వేసిన పిటిషన్లను పరిష్కరించింది. నిందితుల బెయిల్ పిటిషన్ల రద్దు చేయాలన్న సునీత వినతిని సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. అంతేకాకుండా తాము లేవనెత్తిన అభ్యంతరాలపై దర్యాప్తు జరపలేదని సునీత అభ్యంతరంపై ట్రయల్ కోర్టునే ఆశ్రయించాలని సూచించింది. వివేకా హత్య కేసుకు సంబంధించి సెక్షన్ 207 కింద దాఖలైన అన్ని పిటిషన్లను నాలుగు వారాల్లో పరిష్కరించాలని ట్రయల్ కోర్టును సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.కాగా, సీబీఐ నిర్ణయంతో ఈ విషయంలో వివేకా కుమార్తె సునీతకు ఎదురుదెబ్బ తగిలినట్లుగా భావిస్తున్నారు. కేసులో ఇప్పటికే గుర్తించిన నిందితులతోపాటు మరికొందరికి సంబంధం ఉందని సునీత అనుమానిస్తున్నారు. తన అనుమానాలను నివృత్తి చేయాలని కోరుతూ కోర్టుల్లో న్యాయపోరాటం చేస్తున్నారు. దీంతో హత్య కేసు ట్రైల్ కూడా ఆలస్యమవుతోందని అంటున్నారు. దర్యాప్తు పూర్తయిందని, నిందితులు అందరినీ అరెస్టు చేశామని సీబీఐ చెబుతూ వస్తోంది. అదే సమయంలో సునీత అభ్యంతరాలను అనుమానాలను పరిష్కరించేందుకు ట్రయల్ కోర్టు సూచనల మేరకు నిందితుడు సునీల్ యాదవ్ సోదరుడు కిరణ్ యాదవ్, మాజీ సీఎం జగన్ బంధువు అర్జున్ రెడ్డిని విచారించింది.ఈ విచారణలో కొత్త విషయాలు ఏవీ వెలుగు చూడలేదని సీబీఐ తాజాగా సుప్రీంకోర్టుకు నివేదించింది. దీంతో సునీత అనుమానాలు అపోహలుగానే మిగిలిపోయాయని అంటున్నారు. హత్యకు సంబంధించి ట్రయల్ కోర్టులో మూడో చార్జిషీటును కూడా సీబీఐ సమర్పించడంతో దర్యాప్తు పూర్తయిందని సుప్రీంకోర్టు నిర్ణయించిందని అంటున్నారు. ఇకపై ఎలాంటి దర్యాప్తు అవసరం లేదని భావించడమే కాకుండా, విచారణ వేగవంతం చేయాలని ఆదేశించింది. వివేకా హత్య జరిగి ఇప్పటికే ఆరేళు దాటిపోయింది. ఇప్పటికే నిందితుల అరెస్టు జరగడం, చార్జిషీటులు దాఖలు కావడంతో బెయిలు రద్దు పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. ఈ పరిస్థితుల్లో నాలుగు వారాల గడువులోగా 207 కింద దాఖలైన అన్ని పిటిషన్లను పరిష్కరించే పరిస్థితి కనిపిస్తుండటంతో త్వరలో వివేకా కేసుపై విచారణ ముగుస్తుందని అంచనా వేస్తున్నారు.

## ఏపీలో 'ఇంద్రధనస్సు'.. విశేషాలు ఇవే!

**విజయవాడ, మార్చి 11, పెన్ పవర్:** ఏపీలో ఇంద్ర ధనస్సు.. అంటే ప్రకృతి పరంగా ఆకాశంలో ఏర్పడే ఇంద్ర ధనస్సుకాదు.. ప్రభుత్వ పరంగా పేదలను ఆదుకునేందుకు తీసుకువచ్చిన కీలక పథకం. దీని కి సీఎం చంద్రబాబు వినూత్నంగా ఉండాలన్న ఉద్దేశంతో 'ఇంద్రధనస్సు'గా పేరు పెట్టారు. ఈ కార్యక్రమం కింద.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులకు.. ఎంపిక చేసిన ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తారు.తాజాగా జరుగుతున్న 6వ కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు స్వయంగా ఈ పథకాన్ని ప్రకటించారు. గత కొన్నాళ్లుగా దివ్యాంగుల నుంచి వస్తున్న అభ్యర్థన మేరకు.. ఈ ప్రతిపాదనపై నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. వాస్తవానికి ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులో ఉంది. దివ్యాంగు లైన మహిళలు ఈ సేవలు పొందుతున్నారు. అయితే..పురుషల సమస్య ప్రభుత్వానికి విన్నవించారు. ఈ క్రమంలో దివ్యాంగులైన వారు ఎవరైనా.. ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు అవకాశం కల్పించారు.ఈ క్రమంలోనే వినూత్నంగా ఉండే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి.. ఇంద్రధనస్సు అని పేరు నిర్ధారించినట్టు.. సీఎం చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్రంలో ఎంపిక చేసిన బస్సుల్లో దివ్యాంగులు. ఉచితంగా ఎక్కడ నుంచి ఎక్కడికైనా.. తమ ఆధార్ కార్డును చూపించి ప్రయాణించవచ్చని.. తెలిపారు. దీనికి సదరం సర్టిఫికెట్ కూడా ఇస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం 1.5 కోట్ల మంది మహిళలు స్త్రీశక్తి పేరిట అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సులను వినియోగించుకుంటున్నారని తెలిపారు.వీరితోపాటు.. విద్యార్థులు, ఇప్పుడు దివ్యాంగులకు కూడా ఉచిత ఆర్టీసీ సేవలను అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. దివ్యాంగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలోనూ.. వారిని విదేశాలకు పంపించి .. చదివించడంలోనూ టీడీపీ కూటమి ప్రభుత్వం ముందుందని తెలిపారు. వృత్తులను కూడా ప్రోత్సహిస్తు న్నామని చెప్పారు. ట్రైసైకిళ్లతోపాటు.. ట్రైస్కూటీలను కూడా పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. దివ్యాంగులకు అండగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు.

# ఎన్డీయేకు జై కొట్టిన జగన్



**విజయవాడ, మార్చి 11, పెన్ పవర్:** జాతీయస్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి చర్చకు వచ్చింది. ఆ పార్టీ ఇప్పుడు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. జాతీయస్థాయిలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో లోక్సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. ఇండియా కూటమి అంతా ఈ తీర్మానానికి మద్దతు ప్రకటించింది. తృణమూల్ కాంగ్రెస్ సైతం తమ మద్దతు పై ప్రకటన చేసింది. దీనిపై పార్లమెంట్లో చర్చ జరగనుంది. ప్రభుత్వ సమాధానం తర్వాత ఓటింగ్ నిర్వహిస్తారు. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవిశ్వాసానికి మద్దతు ఇస్తుందా? వ్యతిరేకిస్తుందా అనేది హాట్ టాపిక్. ఒక విధంగా ఇది ఆ పార్టీకి సంక్లిష్ట సమస్య. అవిశ్వాసానికి మద్దతు ఇస్తే బిజెపి ఆగ్రహానికి గురికాక తప్పదు. ఒకవేళ వ్యతిరేకిస్తే మాత్రం జాతీయస్థాయిలో ఆ పార్టీకి స్నేహితులు అనేవారు కరువు అవుతారు.వైసీపీ నిర్ణయంపై హాట్ డిస్కషన్.. ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి 21 మంది కూటమి ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరంతా ఎన్డీఏ కు మద్దతుగా ఉంటారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నలుగురు ఎంపీలు ఉన్నారు. కచ్చితంగా వీరు ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అనివార్య పరిస్థితి. పోనీ తెలంగాణలో కెసిఆర్ పార్టీకి ఎంపీలు ఉన్నారా అంటే లేరు. దీంతో ఆ పార్టీకి వచ్చిన ఇబ్బందులు ఏమీ లేవు. 17 మంది ఎంపీలకు గాను చెరి సగం ఎంపీలు కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి పంచుకున్నాయి. ఎంఐఎం కు ఒక్క ఎంపీ ఉన్నారు. అయితే ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం ఏంటి అనేది హాట్ టాపిక్.గతంలో ఉపరాష్ట్రపతి త పాటు స్పీకర్ ఎన్నికల సమయంలో ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇచ్చింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. తాజాగా జగన్మోహన్ రెడ్డి తన పాత కేసుల విషయంలో బెంగళూరు వేదికగా కీలక చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వచ్చాయి. మద్యం కుంభకోణం, వివేకానంద రెడ్డి హత్య కేసు, జగన్ పై ఉన్న పాత కేసులు తెరపైకి వస్తున్న నేపథ్యంలో.. జగన్మోహన్ రెడ్డి కచ్చితంగా ఎన్డీఏకు మద్దతుగా నిలుస్తారన్న వారే అధికం. పార్టీ ఎంపీలతో ఇప్పటికే సమావేశం నిర్వహించారు జగన్మోహన్ రెడ్డి. సూత్రప్రాయంగా ఎన్డీఏకు మద్దతు ఇచ్చేందుకు ఒక నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఒకవైపు బిజెపి భాగస్వామిగా ఉన్న కూటమికి వ్యతిరేకంగా ఉంటూనే.. తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా ఉన్న ఎన్డీఏకు జగన్మోహన్ రెడ్డి మద్దతు తెలపడం మాత్రం జాతీయస్థాయిలో హాట్ టాపిక్ అవుతోంది. ఇది ఆ పార్టీకి ఇబ్బందికరమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

# లిక్కర్ స్కాంలో ఆస్తుల అటాచ్






**విజయవాడ, మార్చి 11, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ లో ఈడీ దూకుడు పెంచింది. మాజీ సీఎం జగన్ తరపున పనులు చక్కబెట్టారన్న ఆరోపణలున్న వారిని ఈడీ పిలిచి ప్రశ్నిస్తోంది. ఇప్పటికే వెయ్యి కోట్ల మనీలాండరింగ్ ను గుర్తించినట్లుగా చెప్పి నాలుగు వందల కోట్లకు పైగా ఆస్తులను అటాచ్ చేసింది. సిట్ దర్యాప్తుపై వైసీపీ తీవ్ర విమర్శలుచేసింది. అసలు మద్యం స్కామే లేదని అంతా సృష్టిస్తున్నారని ఆరోపించింది. కానీ ఈడీ దర్యాప్తుపై మాత్రం నోరు మెదపడం లేదు. ఎందుకు మౌనంగా ఉంటున్నారు? ఆంధ్రప్రదేశ్ మద్యం స్కాంలో జరిగిన సుమారు రూ. 4,000 కోట్ల కుంభకోణం కేసులో ఈడీ తన పట్టును బిగిస్తోంది. ఏకంగా రూ. 441.63 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేయడం రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపింది. ఇందులో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డి, బూనేటి చాణక్య, వాసుదేవరెడ్డి వంటి వారి స్థిరాస్తులు, బ్యాంక్ నిల్వలు ఉన్నాయి. ఇప్పటివరకు దాదాపు రూ. 1,048 కోట్ల మేర ముడుపులు చేతులు మారినట్లు ఈడీ నిర్ధారించింది. మద్యం తయారీదారుల నుంచి బలవంతంగా నగదు, బంగారం వసూలు చేశారని, ఆ సొమ్మును షెల్ కంపెనీల ద్వారా మళ్లించారని దర్యాప్తు సంస్థ గట్టి ఆధారాలు సేకరించింది.గతంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ దర్యాప్తు చేపట్టినప్పుడు వైఎస్సార్సీపీ నేతలు తీవ్రంగా స్పందించాయి. అదంతా రాజకీయ కక్ష సాధింపు అని, టీడీపీ ప్రభుత్వం కావాలనే అబద్ధపు కేసులు సృష్టిస్తోందని ఆరోపించాయి. కానీ, ఇప్పుడు ఈడీ రంగంలోకి దిగి ఆస్తులను జప్తు చేస్తున్నా, నోటీసులు జారీ చేస్తున్నా వైఎస్సార్సీపీ అగ్రనాయకత్వం నుంచి ఆ స్థాయిలో ఖండనలు రావడం లేదు. సిట్‌ను విమర్శించినట్లుగా ఈడీని విమర్శించలేకపోవడం వెనుక పెద్ద రాజకీయ వ్యూహం , భయం దాగి ఉన్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. కేంద్ర దర్యాప్తు సంస్థ అయిన ఈడీని నేరుగా టార్గెట్ చేస్తే అది ఢిల్లీ స్థాయిలో రివర్స్ అవుతుందనే ఆందోళన వైఎస్సార్సీపీలో కనిపిస్తోందని చెబుతున్నారు. అందుకే సిట్‌ను రాష్ట్ర ప్రభుత్వ విభాగంగా ముద్ర వేసి తిట్టగలిగిన వారు, ఈడీ దగ్గరకు వచ్చేసరికి మౌనంగా ఉండిపోతున్నారు. ఈడీ తన దర్యాప్తులో మనీ లాండరింగ్ ఆధారాలతో చర్యలు తీసుకోవడం వైఎస్సార్సీపీకి గట్టి ఎదురుదెబ్బ. కేవలం రాజకీయ ఆరోపణలైతే ప్రజల్లో సానుభూతి పొందవచ్చు, కానీ వందల కోట్ల ఆస్తులను జప్తు చేయడం, నగదు లావాదేవీలను సాక్ష్యాలతో సహా చూపడం వంటివి ప్రజల్లో పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తాయి. ఈ స్కామ్‌లో ఇప్పటికే జగన్ కు అత్యంత సన్నిహితులుగా వ్యవహరించిన వారిని పిలిచి ప్రశ్నించారు ఈడీ అధికారులు. ఐదేళ్ల పాటు వైసీపీ హయాంలో పూర్తి స్థాయిలో చక్రం తిప్పిన మాజీ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, జగన్ వ్యక్తిగత పీఏ కృష్ణమోహన్ రెడ్డి వంటి వారిని పిలిపించి.. గత పదేళ్ల బ్యాంక్ స్టేట్‌మెంట్లు, పాన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న ఆస్తుల డాక్యుమెంట్లను తీసుకున్నారు. అలాగే జగన్‌కు మరో అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన విజయవాడ జిల్లా జైలులో ఉన్న ఏ1 నిందితుడు రాజ్ కేసిరెడ్డిని కోర్టు అనుమతితో విచారించి కీలక వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఆయన ఇచ్చిన సమాచారం ఆధారంగానే ప్రస్తుతం ఇతర అధికారులకు, రాజకీయ అనుచరులకు నోటీసులు వెళు న్నాయి. ఈ అంశంపై విమర్శలు గుప్పించడం కన్నా. ..సైలెంట్ గా ఉండటమే మంచిదని వైసీపీ భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది.

## కావాలనే గిల్‌ని తప్పించి సూర్యకు కెప్టెన్సీ..
# గంభీర్- అగార్కర్ నిర్ణయం భేష్






**హైదరాబాద్ పెన్ పవర్:** ప్లేయర్స్ మంచి ప్రదర్శన చేస్తే మ్యాచ్ లోనైనా టోర్నమెంట్ లోనైనా ఉంటారు. మరి వారిని నడిపించే సారథిగా కూడా అదే స్థాయిలో ఉండాలి. ఆ ఆటగాళ్లను ఎంపిక చేసే సెలక్టరుకి కాస్త పరిజ్ఞానం ఉండాలి. ఈ మూడు అంశాలు కుదిరితే 'కప్ గెలవడం' విజయవంతం అవుతుంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్,- చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ద్వయానికి కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జత కలవడంతో టీ20 ప్రపంచ కప్ ని భారత జట్టు కైవసం చేసుకుంది. ఈ మెగా టోర్నీకి ముందు అగార్కర్--- గంభీర్ తీసుకున్న కఠిన నిర్ణయాలతోనే ఇది సాధ్యమైందని చెప్పాలి.

రోహిత్ శర్మ టీ20లకి వీడ్కోలు చెప్పడంతో హార్దిక్ కి సారథ్య బాధ్యతలు ఇస్తారని అందరూ భావించారు. కానీ సూర్యకుమార్ ని గంభీర్-- అగార్కర్ కెప్టెన్ గా ఎంపిక చేశారు. ప్రపంచ కప్ ముందు జరిగిన ద్వైపాక్షిక సిరీస్ లలో శుభ్ మన్ గిల్ ని సూర్యకు డిప్యూటీగా మేనేజ్మెంట్ ఎంపిక చేసింది. భవిష్యత్తులో గిల్ కే సారథ్యం అప్పగిస్తారనే ప్రచారం జోరుగా సాగింది. గిల్ వరుసగా విఫలం కావడంతో.. సూర్య కివీస్ తో జరిగిన సిరీస్ లో మాత్రమే కాస్త ఫర్వాలేదనిపించడంతో.. అతడిపై నమ్మకం ఉంచిన అగార్కర్---గంభీర్ కెప్టెన్ గా కొనసాగించారు. దీంతో సూర్య దూకుడుగా ఆడగలడని భావించిన బీసీసీఐ సెలక్షన్ కమిటీ.. గిల్ పై వేటు వేసింది. తమకు ఆడే విధానమే ముఖ్యం.. ఫామ్ తాత్కాలికమని ఇతర సభ్యులకూ హెచ్చరిక పంపినట్లు అయింది. దాదాపు 2 ఏళ్లు జాతీయ జట్టుకు దూరమైన ఇషాన్ దేశవాళీలో అదరగొట్టడంతో.. జాతీయ జట్టులో అతడికి మళ్లీ ఛాన్స్ కల్పించడం.. ఈ ప్రపంచకప్ లోనూ దూకుడుగా ఆడిన విషయం అందరికి తెలిసిందే. అందుకే, ఈ కప్ గెలిచిన అనంతరం రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మణ్, అజిత అగార్కర్ కి ఈ ట్రోఫీని అంకితం చేస్తున్నట్లు గౌతమ్ గంభీర్ వెల్లడించాడు. చీఫ్ సెలక్టర్ గా అజిత్ అగార్కర్ పదవీ కాలం ఈ ఏడాది జూన్ తో ముగుస్తుంది. ఇప్పటికే అతడి పదవీకాలాన్ని బీసీసీఐ పొడిగించింది. కానీ 2027లో వన్డే ప్రపంచ కప్, వరల్డ్ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్, 2028లో ఒలింపిక్స్ పాటు అదే ఏడాది టీ20 ప్రపంచ కప్ ఉండటంతో.. అజిత్ పదవి కాలాన్ని మరికొంతకాలం పొడిగిస్తారనే ప్రచారం జరుగుతుంది. అలాగే గంభీర్ పదవీకాలం కూడా వచ్చే ఏడాది వన్డే వరల్డ్ కప్ వరకు మాత్రమే ఉంది. వీరిద్దరిని మరికొంతకాలం ఉపయోగించుకుంటే మరిన్ని టైటిళ్లను టీమిండియా కైవసం చేసుకుంటుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సూర్య కుమార్ తన లక్ష్యాలేంటో క్లియర్ గా చెప్పేశాడు. ప్లేయర్ గా, కోచ్ గా ఇప్పటికే టీ20 ప్రపంచ కప్ ను గెలిచిన గంభీర్.. వన్డే ప్రపంచ కప్ నూ సాధిస్తే మరో అరుదైన రికార్డును తన ఖాతాలో పడటం ఖాయం. మరే ఇతర ప్రధాన కోచ్ కూడా ఇలాంటి చరిత్రను నమోదు చేయలేదు. ధోనీ నాయకత్వంలో గెలిచిన 2011 వన్డే వరల్డ్ కప్ జట్టులోనూ గంభీర్ సభ్యుడే ఉన్నాడు.

# టీమిండియా నెక్స్ట్ టీ20 కెప్టెన్‌గా సంజు శాంసన్..







**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత భారత జట్టు సంబరాల్లో మునిగిపోయింది. ఇప్పటి వరకు మూడు సార్లు టీ20 ప్రపంచ కప్ కైవసం చేసుకున్న తొలి జట్టుగా ఇండియ నిలవగా.. సొంతగడ్డపై ట్రోఫీ నెగ్గిన మొదటి జట్టుగా రికార్డు నెలకొల్పింది. 2024 ప్రపంచకప్ ట్రోఫీ కైవసం చేసుకున్న తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి స్టార్లు రిటైర్‌మెంట్ ఇవ్వగా,, యువ జట్టు ఎలా ఆడుతుందోనని అనుమానాలు వ్యక్తం అయ్యాయి. కానీ అవన్నీ ఫటాపంచల్ చేస్తూ 2026 విశ్వవిజేతగా అవతరించింది. రోహిత్ శర్మ నుంచి టీ20 పగ్గాలు తీసుకున్న సూర్యకుమార్ యాదవ్ ఇప్పటి వరకు ఒక్క సిరీస్ కూడా ఓడిపోని సారథిగా నిలిచాడు. ఆసియా కప్, టీ20 ప్రపంచకప్ గెలిపించిన కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. కాగా భారత జట్టు భవిష్యత్ కెప్టెన్ గురించి ఇప్పటి నుంచి సోషల్ మీడియాలో తెగ చర్చలు స్టార్ట్ అయ్యాయి. ప్రస్తుతం సూర్యకి 35 ఏళ్లు కాగా.. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్, వచ్చే వరల్డ్ కప్ (2028) నాటికి అతడికి 37 ఏళ్లు వస్తాయి. కాబట్టి, టీమ్‌లో ఉన్నప్పటికీ.. కెప్టెన్‌గా మాత్రం కొనసాగుతాడా లేదా అనేది డౌటే.

ప్రస్తుతం ఉన్న జట్టులో కెప్టెన్సీ రేసులో చాలామంది ఆటగాళ్ల పేర్లు వినిపిస్తున్నాయి. మొదటి వరుసలో మాత్రం సంజూ శాంసన్ పేరు ఉంది. వరల్డ్ కప్ లో చివరి మూడు మ్యాచ్ లలో చేసిన?అద్భుత ప్రదర్శన చేసి భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ టీమ్‌కు కెప్టెన్‌గా పని చేసిన అనుభవం అతడికి ఉంది. జట్టులోని సీనియర్ ప్లేయర్ కావడంతో సూర్యకు సరైన వారసుడిగా సంజూనే అని పలువురు మాజీలు విశ్లేషిస్తున్నారు. కొత్త కెప్టెన్సీపై టీమిండియా మాజీ క్రికెటర్ మొహమ్మద్ కైఫ్ మాట్లాడుతూ.. టీ20 జట్టు సారథిగా సంజూ శాంసన్ మంచి ఎంపిక అన్నారు. సంజూకు కెప్టెన్ ఉండాల్సిన అన్ని లక్షణాలు ఉన్నాయి.. క్లిష్ట సమయాల్లో కూడా ఎలాంటి టెన్షన్ లేకుండా నిర్ణయాలు తీసుకునే సత్తా అతడికి ఉందన్నారు. సూర్యకుమార్ తరువాత కొత్త కెప్టెన్ ఎవరు అని ఇప్పుడే చెప్పడం చాలా కష్టం.. సంజూ మాత్రం ముందు వరుసలో ఉంటాడని పేర్కొన్నాడు. కెప్టెన్ ప్రపంచాన్ని చూసిన వ్యక్తి అయి ఉండాలని.. బౌలింగ్‌లో మార్పులు.. సరైన ఆటగాళ్లను తుది జట్టులో ఆడించడం.. ఫామ్‌లో లేని వాళ్లకు సపోర్టు చేయడం ఆటలో భాగమని కెప్టెన్‌గా తెలిసిన వ్యక్తి ఉండాలన్నాడు. శాంసన్ కచ్చితంగా కెప్టెన్సీ రేసులో ఉంటాడని నేను భావిస్తున్నాను అని కైఫ్ పేర్కొన్నారు. సూర్యకుమార్ రిటైర్‌మెంట్ ప్రకటిస్తే.. ఆ స్థానాన్ని భర్తీ చేయగలడు వ్యక్తి సంజునే.. ఐపీఎల్‌లో చాలా మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. రాజస్థాన్ రాయల్స్‌ను 2022 ఫైనల్‌కు తీసుకెళ్లాడు. అతడి వయస్సు కేవలం 31 ఏళ్లు మాత్రమే.. కాబట్టి, టీమిండియా తదుపరి కెప్టెన్ కావొచ్చని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం జట్టులో ఉన్న వారిలో హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలు ఇచ్చి.. తీసేశారు. వైస్ కెప్టెన్‌గా ఉన్న అక్షర్ పటేల్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే ఛాన్స్ లు చాలా తక్కువగా ఉన్నాయి. మిగిలిన వారందరితో పోల్చితే, సంజూనే ది బెస్ట్ ఆప్షన్‌గా కనిపిస్తున్నాడని ఇతర మాజీ ఆటగాళ్లు వెల్లడిస్తున్నారు.

# చెన్నైలోకి సంజు శాంసన్ ఎంట్రీ.. ధోనీ ఆడటంపై అనుమానాలు.. సీఈవో ఏమన్నారంటే!







**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) 2026 19వ సీజన్ మార్చి 28వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ క్యాష్ రిచ్ లీగ్ కోసం ఇప్పటికే అన్ని ఫ్రాంచైజీలు తమ ప్రాక్టీస్ క్యాంపులను ప్రారంభించాయి. దీంతో గత సీజన్ లో పేలవ ప్రదర్శనతో టోర్నీని ముగించిన చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి జట్టులో భారీ మార్పులు చేసింది. దీంతో టీమ్ లోకి కొత్తగా సంజు శాంసన్ తో పాటు యువ ఆటగాళ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. అయితే జట్టులోకి సంజు ఎంట్రీ ఇవ్వడంతో.. వయసు కారణంగా ఎంఎస్ ధోనీ అన్ని మ్యాచ్‌లలో ఆడగలరా అన్న సందేహాలు అభిమానుల్లో నెలకొన్నాయి.. ఆయన బెంచ్ కే పరిమితం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతుంది. మహేంద్ర సింగ్ ధోనీ ఆడటంపై చెన్నై సూపర్ కింగ్స్ సీఈఓ కాశీ విశ్వనాథన్ మాట్లాడుతూ.. ఐపీఎల్ 2026 సీజన్‌లో దాదాపు అన్ని మ్యాచ్‌లలో ధోనీ ఆడే అవకాశం ఉందని తెలిపారు. ఆయన జట్టులో ఏ పొజిషన్ లో ఆడతారన్నది టీమ్ మేనేజ్‌మెంట్ తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉందన్నారు. జట్టు కోచింగ్ సిబ్బంది నిర్ణయం మేరకు ఆయన బ్యాట్స్‌మన్‌గా ఆడతారా, వికెట్ కీపర్‌-బ్యాటర్‌గా ఆడతారా లేదా ఇంపాక్ట్ ప్లేయర్‌గా వస్తారా అన్నది త్వరలోనే నిర్ణయిస్తామని వెల్లడించారు.

**చెన్నైలోనే సీఎస్కే హోమ్ మ్యాచ్‌లు:**
ఈ ఏడాది జరగనున్న ఐపీఎల్ షెడ్యూల్ త్వరలో ప్రకటించే అవకాశం ఉందని సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ తెలిపారు. దేశంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో షెడ్యూల్ ప్రకటన కొంత ఆలస్యమైంది. మా హోమ్ మ్యాచ్‌లు అన్నీ తమిళనాడులోనే జరుగుతాయి.. షెడ్యూల్‌ను దీజజ× ప్రకటించేందుకు మేము వేచి చూస్తున్నామని చెప్పారు. ఇక టీమిండియా వరుసగా రెండోసారి టీ20 వరల్డ్ కప్ గెలవడం పట్ల కూడా ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సీఎస్కే ఆటగాళ్లు సంజు శాంసన్, శివమ్ దూబే టోర్నీలో అద్భుతమైన ప్రదర్శన చేశారని పేర్కొన్నారు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ప్రాక్టీస్ క్యాంప్ సజావుగా సాగుతుంది. ఇప్పటి వరకు ఎలాంటి సమస్యలు లేవని కాశీ విశ్వనాథన్ వెల్లడించారు.

# స్టన్నింగ్ డార్క్ లుక్‌లో శ్రుతి హాసన్ గ్లామర్ షో



స్టైలిష్ కో-ఆర్డ్ ఫోటోషూట్‌లో కావ్య థాపర్ గ్లామర్‌ను ప్రసరిస్తుంది



జిన్నీ వెడ్స్ సన్నీ 2ని ప్రమోట్ చేస్తున్నప్పుడు మేధా శంకర్ గ్రీన్ లెహంగాలో స్టన్స్ చేసింది

టాలీవుడ్ బ్యూటీ శ్రుతి హాసన్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఒకపక్క తన మధురమైన గొంతుతో మ్యూజిక్ లవర్స్‌ను మైమరపిస్తూనే, మరోపక్క అదిరిపోయే ఫోటోషూట్లతో కుర్రకారు గుండెల్లో సెగలు రేపుతోంది. రీసెంట్‌గా ఆమె షేర్ చేసిన బ్లాక్ అవుట్‌ఫిట్ ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. ఆ డార్క్ అండ్ బోల్డ్ లుక్‌లో శ్రుతి స్టైల్ చూస్తే ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. అసలు శ్రుతి కొత్త ప్రాజెక్ట్స్ గురించి, ఆ ఫోటోల స్పెషాలిటీ ఏంటో ఇప్పుడు చూద్దాం.

**'పవళమల్లి'తో మాయ చేస్తున్న శ్రుతి.. మ్యూజిక్ మ్యాజిక్:**
శ్రుతి హాసన్‌కు నటనతో పాటు సంగీతం అంటే ఎంత ప్రాణమో మనకు తెలిసిందే. రీసెంట్‌గా ఆమె మహేష్ వారణాసి మూవీలో 'సంచారి' అనే పాటతో మెప్పించగా, ఇప్పుడు 'పవళ మల్లి' అనే మరో బ్యూటిఫుల్ సాంగ్‌తో మన ముందుకు వచ్చింది. యంగ్ కంపోజర్ సాయి అభ్యంకర్ సంగీత దర్శకత్వంలో రూపొందిన ఈ పాటలో శ్రుతి తన గంభీరమైన గొంతుతో ప్రాణం పోసింది. ఈ పాట వింటుంటే తెలియని హాయి కలుగుతోందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. కేవలం నటిగానే కాకుండా, ఒక సింగర్‌గా కూడా తనకంటూ ఒక ప్రత్యేకమైన బ్రాండ్‌ను క్రియేట్ చేసుకుంటోంది శ్రుతి.



**బ్లాక్ డ్రెస్.. రెడ్ బ్యాక్‌గ్రౌండ్.. అదిరిపోయిన ఫోటోషూట్:**
పాటలతో పాటు శ్రుతి లేటెస్ట్ ఫోటోషూట్ ఇప్పుడు వైరల్‌గా మారింది. స్టైలిష్ బ్లాక్ క్రాప్ టాప్, లాంగ్ స్కర్ట్‌తో పాటు ఎంబ్రాయిడరీ చేసిన జాకెట్‌ను ధరించి ఆమె ఇచ్చిన పోజులు అదిరిపోయాయి. డార్క్ కలర్ థీమ్‌లో ఉన్న ఈ ఫోటోలకు రెడ్ బ్యాక్‌గ్రౌండ్ తోడవ్వడంతో అవి మరింత అందంగా కనిపిస్తున్నాయి. మినిమల్ యాక్సెసరీస్, సింపుల్ హెయిర్ స్టైల్‌తో శ్రుతి తన బాడీ లాంగ్వేజ్‌తోనే ఒక పవర్‌ఫుల్ వైబ్‌ను క్రియేట్ చేసింది. ముఖ్యంగా ఆమె కళ్లల్లో ఇంటెన్సిటీ ఫోటోలకు హైలైట్‌గా నిలిచింది.**లైన్ లో క్రేజీ ప్రాజెక్టులు.. సలార్ 2 కోసం వెయిటింగ్:**
శ్రుతి కెరీర్ ప్రస్తుతం మూడు సినిమాలు, ఆరు పాటలు అన్నట్లుగా సాగుతోంది. తెలుగులో 'ఆకాశంలో ఒక తార', తమిళంలో 'ట్రైన్' వంటి వెరైటీ సినిమాల్లో ఆమె నటిస్తోంది. అయితే అందరి కళ్లు మాత్రం ప్రభాస్ సరసన ఆమె నటించబోతున్న 'సలార్ పార్ట్ 2' మీదనే ఉన్నాయి. ఇక ప్రస్తుతం ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇలా అటు సినిమాలతో, ఇటు ఫ్యాషన్ ఇంకా మ్యూజిక్ తో శ్రుతి హాసన్ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూ తన క్రేజ్‌ను డబుల్ చేసుకుంటోంది.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D V RAO, FLAT NO: 402, VIGNESWARA PRANATHI REDDY TOWERS, OPP. BHARAT PETROLBUNK, VIDYANAGAR, TIRUPATI Dist.,editor GANTYADA APPARAO. PRGI Registration No. "APTEL/25/A4409" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965